# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 27, జులై 2026 16 పేజీలు


## ఆధ్యాత్మిక శోభతో గోదావరి నదీహారతి

ఆషాఢ శుక్ల ద్వాదశి సందర్భంగా విశేష పూజలు

గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన

భక్తులతో కళకళలాడిన భద్రాచలం స్నానఘట్టం



16వ పేజీలో...

# ఏజెన్సీ డీఈఓ పోస్టు మాయం!

## గిరిజన విద్యకు దిక్కెవరు?




ఏజెన్సీ డీఈవో ఎక్కడ?.. గిరిజన సంక్షేమ శాఖలో నాణ్యమైన విద్య ఇక మిథ్యేనా?

- సంక్షేమమే కనిపిస్తోంది... నాణ్యమైన విద్య సంక్షోభం తీరేదెలా ?
- 2014 జిల్లా విభజనతో గిరిజన విద్యా వ్యవస్థకు భారీ దెబ్బ
- అకడెమిక్ పర్యవేక్షణ లేక ఆశ్రమ పాఠశాలల్లో పడిపోతున్న ప్రమాణాలు
- జీఓ 301 పోస్టు ఖాళీపై ఎందుకు ఉన్నతాధికారుల మౌనం ?
- 243 మంది ఉపాధ్యాయులు... కానీ విద్యా పర్యవేక్షకుడు లేరు!
- ఏటీడీఓలకు సంక్షేమ భారం... విద్యా పర్యవేక్షణకు బ్రేక్
- ఒక పోస్టు లేక వేలాది గిరిజన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం
- పదో తరగతి ఫలితాలపై ప్రభావం చూపుతున్న డీఈవో కొరత
- గిరిజన విద్యను గాడిలో పెట్టాలంటే ఏజెన్సీ డీఈవో తప్పనిసరి
- పూర్వ వైభవం కోసం మరోసారి జీఓ301 అమలు చేయాలి
- ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఎంఈఓ ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు పర్యవేక్షణ అధికారాలు ఉన్ననూ 243 ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఒక్క తనిఖీ లేదు

ఐటీడీఏలో ఏజెన్సీ డీఈవో పోస్టు పునరుద్ధరణకు గిరిజన సంఘాలు, గిరిజన ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:** ఒకప్పుడు ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యకు దశ దిశ మార్గనిర్దేశం చేసిన రెండు కళ్ళలో ఒకటి గత డీటీడబ్ల్యూఓ /డీడీ, రెండవది అకడెమిక్ పర్యవేక్షణకు సంభంధించిన ఏజెన్సీ జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) గారిది, సదరు ప్రాముఖ్యత సంతరించుకున్న పోస్టు జిల్లా విభజన అనతరం కనుమరుగైపోవడంతో గిరిజన విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ పూర్తిగా బలహీనపడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన శాఖ అధికారులద్వారా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ విద్యా ప్రమాణాలు మాత్రం క్షీణిస్తున్నాయనే ఆందోళన గిరిజన ప్రాంతాల్లో వ్యక్తమవుతోంది.

2వ పేజీలో...





వివరాలు 2 లో..

## ఇసుక రీచ్‌లు నడవాలంటే...

# సీతారామ చల్లగా ఉండాలి

- కాలువల కోసం తీసిన మట్టి ర్యాంపుల్లో కి తరలించాలి
- సీతారామ కోసం వేసిన రోడ్ల పై ఇసుక లారీలు తిరగాలి
- అధికారుల కళ్లముందే అరాచకాలు
- సీతారామ గుట్టలు చిన్నబోతున్నాయి

మణుగూరు, ప్రభాతవార్త,జులై 26

పినపాక నియోజక వర్గంలో ఇసుక రీచ్ లన్ని సీతారామ ప్రాజెక్టు నే నమ్ముకుని వ్యాపారాలు సాగిస్తున్నాయి. సీతారామ కాలువల తవ్వకం వారికి కాసుల వర్షం కురిపిస్తుంది. కాలువల్లో తీసిన మట్టి,భారీ బౌలర్స్ ఇసుక రీచ్ ల నుంచి గోదావరి లోకి భారీ రోడ్ల నిర్మాణానికి ఉపయగపడటంతో మట్టి దొంగలు,గ్రావెల్ దొంగలు ఇష్టారాజ్యంగా దోపిడి



# ఖమ్మంలో టీ కేఫ్‌లు రౌడీ షీటర్ల అడ్డాలు!

- మత్తు పదార్థాలను అలవాటు చేస్తూ.. విద్యార్థులను తమకు బానిసలుగా మార్చుకుంటున్న కొందరు రౌడీషీటర్లు
- సెటిల్మెంట్లు అక్రమ కార్యకలాపాలకు అడ్డాలుగా ఖమ్మంలోని కొన్ని టీ కేఫ్‌లు
- రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై కొరవడిన పోలీసు నిఘా



మైనర్లు, విద్యార్థులే టార్గెట్... మత్తుకు బానిసలు

రౌడీయిజం అంటే హీరోయిజంగా యువతను తప్పుదారి పట్టిస్తున్న వైనం

మైనర్లు, విద్యార్థులే టార్గెట్‌గా కార్యకలాపాలు

రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరంలో ఇప్పుడు ఓపెన్ టీ కేఫ్ ల సంస్కృతి విపరీతంగా చోటుచేసుకుంది. ఖమ్మం నడిబొడ్డు నుండి నాలుగు వైపులా నగర శివారుల వరకు ఇబ్బడి ముబ్బడిగా టీ కేఫ్ లు పుట్టుకొచ్చాయి. వివిధ వ్యాపార కార్యకలాపాల కోసం కొందరు, తమ పనిలో రిలీఫ్ కోసం కొందరు, ఆటవిడుపు కోసం కొందరు చదువులు చదివి టీ తాగి రిలాక్స్ అవుదామని కొందరు ఆయా ప్రాంతాల్లోని టీ కేఫ్ ల దగ్గరకు నిరంతరం వెళ్లి వస్తుంటారు.

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

2వ పేజీలో...

# ఏజెన్సీ డీఈవో పోస్టు మాయం...

## మొదటి పేజీ తరువాయి..

గిరిజనుల కోసం ప్రత్యేక సంక్షేమ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం 1966లో ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేసింది. అనంతరం 1973లో గిరిజన సంక్షేమ వసతి గృహాలు, 1974లో ఆశ్రమ పాఠశాలలు, తర్వాత ఇంటర్ స్థాయి ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేస్తూ గిరిజన విద్యాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది.

ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటిడీఏ భద్రాచలం పరిధిలో 49 ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, 223 ప్రాథమిక పాఠశాలలు కొనసాగుతున్నాయి. వందలాది మంది ఉపాధ్యాయులు వేలకొలది విద్యార్థినీ విద్యార్థులకు సేవలందిస్తున్నప్పటికీ విద్యా ప్రమాణాలను పర్యవేక్షించే ఏజెన్సీ డీఈవో పోస్టు ఉనికి లేకపోవడం క్షేత్ర స్థాయిలో సందర్శనలు మరియు తనిఖీలు లేకపోవుట ప్రధాన లోటుగా మారిందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.కనీసం సదరు పోస్టు తిరిగి విద్యాశాఖ నుండి రప్పించేదుకు కనీస ప్రయత్నాలు చేయడం లేదని విమర్శలు వినబడుతున్నాయి

1995లో జీఓ ఎంఎస్ నెం.301 ద్వారా ప్రతి ఐటిడీఏలో ఏజెన్సీ జిల్లా విద్యాశాఖాధికారిని నియమించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరికి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన సంక్షేమా పాటశాలలతో పాటు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాటశాలలపై పర్యవేక్షణ అధికారాలు ఉండేవి. అప్పట్లో డీఈవో (ఏ) ఆధ్వర్యంలో సీనియర్ ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులతో బృందాలు గా ఏర్పడి ఒక ప్రణాళిక ప్రకారం పాఠశాలలను తనిఖీ చేయడంతో పాటు ఉపాధ్యాయులకు అకడమిక్ అంశములపై మార్గనిర్దేశం చేసేవారు. దీంతో పదో తరగతి ఫలితాలు కూడా మెరుగ్గా ఉండేవని మాజీ ఉపాధ్యాయులు తమ అనుభవాలను గుర్తుచేస్తున్నారు. 2000 కు ముందు ।గిదీతి భద్రాచలం కు 230 బిజుజురీ పాటశాలలు ప్రధానిక విధ్యా స్థాయిలో ్నమజూరు కాబడ్డాయి ,వీటిలో అర్హతకలిగి ఏజెన్సీ ప్రాంతంలో నివశిస్తున్న గిరిజనులకు మాత్రమే ఉపాధ్యాయులుగా 100!! నియమించాలని ఉన్న Go275 నాకు వ్యతిరేఖము గా ఆనాడు గౌరవ హైకోర్టు హైరాబాదు వాదనలో ఉన్నది,దాని వల్ల సదరు 230 బిజుజురీ పాటశాల లో ఉపాధ్యాయుల నియామునకు అంతరాయం ఏర్పడింది , కానీ అప్పటి జిల్లా కలెక్టర్ మరియు శివీ ఐటిశడిప గారి చొరవ వల్ల దీనివీ ఏజెన్సీ ద్వారా 230 పోస్టులను పెండింగులో ఉన్న వాదనపై రాబోవు కోర్టు తీర్పుకు కట్టుబడి 230 బిజుజురీ పాటశాలలలో స్థానిక గిరిజన అభ్యర్థులను SGTలుగా న్నిపుటలో దీనివీ ఏజెన్సీ పాత్ర మరువలేనిది, అట్లు నియామకం కాబడిన SGTలు కొంతమది SA, PGHM పదోన్నతులతో ఆశ్రమ ఉన్నత పాటశాలలలో కొనసాగుతున్నారు.

అయితే జిల్లా పునర్విభజన తర్వాత ఏజెన్సీ డీఈవో పోస్టు అదృశ్యమైపోవడంతో ప్రస్తుతం ఉన్న గిరిజన సంక్షేమ అధికారులు ప్రధానంగా పాటశాలల వసతి గృహాల అంశాలకే పరిమితమవుతున్నారని, విద్యా పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ లేకపోవడం వల్ల ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన బోధన దెబ్బతింటోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు ఏజెన్సీ డీఈవో పోస్టు జిల్లా విభజన అనతరం విధ్య శాఖకు బదిలీ చేసేటప్పుడు ITDA అధికారుల నుండి ఉన్నతాధికారులు వివణ తేసికొనక పోవడం ఆశ్చర్య. ఉదాహరణకు ITDA ఎటూరినాగరములో ఉప విద్యాశాఖాధికారి పోస్టు ఇప్పటికీ ఉండటం దాన్ని ఒక సీనియర్ ప్రధానోపాద్యాయునితో నడిపించడం గమనార్హం, ।గిదీతి, భద్రాచలము నాకు కూడా ఉప విద్యాశాఖాధికారి నియామకమునకు పరిపాలనా పరమైన అనుమతి వచ్చినప్పటికీ ఏ PGHM అట్టి విధులు నీతిది హుదాలో ముందుకు రాకపోవడం, విధిలేని పరిస్థితులలో విద్యా శాఖ తరపున ఏర్పడిన శిలీశిది నందు ACMO(అకడెమిక్ మోనిటరింగ్ అధికారి )PGHM కంటే తక్కువహోదా ఉన్నవారిని నియమించుటవలన వారు ఆశ్రమ ఉన్నత పాటశాల పర్యవేక్షణ /సందర్శన సమయములో గమనించిన లోపాలపై ఉన్నతాధికారులకు నివేదించులో వారి హోదా వెసులుబాటు కానవస్తున్నది. ఇట్టి పరిస్థితులలో గిరిజన విద్యార్థుల విధ్య మరియు సంక్షేమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీఓ ఎంఎస్ నెం.301 ప్రకారం ఏజెన్సీ జిల్లా విద్యాశాఖాధికారి పోస్టును తక్షణమే పునరుద్ధరించుటకు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి రాష్ట్ర ఉన్నతాధికారులకు లేఖ వ్రాసి పూర్వ వ్యవస్థను తిరిగి తీసుకురావాలని లేదా ఉప విద్యాశాఖాధికారి పోస్టుకు సన్నాహాలు యుద్ధ ప్రాతిపదికపై సన్నాహాలు చేపట్టాలని స్థానికులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇక్కడ దీనివీ ఏజెన్సీ గా పనిచేసిన పి.ప్రభాకర్ , పి .శ్రీహరి,. స్రినివాసాచారి, ఎన్ రాజేష్ వంటి అధికారులు ప్రస్తుతం రాష్ట్ర విద్యా శాఖలో ఉన్నపదవు;ల్లో ఉన్నారు వారి అనుభవాలు కూడా ప్రభ్నుత్వ పరిగణలోనికి తీసికొని సదరు పోష్టు ప్రాముఖ్యతను బట్టి మరలా ITDAకు రప్పించాలి

# ఖమ్మంలో టీ కేఫ్‌లు !!

# రౌడీ షీటర్ల అడ్డాలు.!

## మొదటి పేజీ తరువాయి..

నగరం నడిబొడ్డితోపాటు అన్ని ప్రధానమైన ఏరియాల్లో,నగర శివారు ప్రాంతాల్లోనూ ఆహ్లాదకరంగా ఓపెన్ టీ కేఫ్ లు ఏర్పాటు చేసుకుని కొందరు జీవనం సాగిస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రస్తుతం టీ కేఫ్ ల అడ్డగా నయా దందా సాగుతోంది. పగలు రాత్రులు తేడా లేకుండా నిరాటంకంగా కొందరు రౌడీషీటర్లు టీ కేఫ్ ల అడ్డగా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. మైనర్లు విద్యార్థులే లక్ష్యంగా వారిని మత్తు పదార్థాలకు బానిసలు చేస్తూ.. తమ అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించుకున్నటున్నట్లు తెలుస్తోంది. రౌడీయిజం అంటే హీరోయిజం గా చూపిస్తూ.. అమాయక యువతను, టెన్త్,ఇంటర్ విద్యార్థులను తమ వెంట తిప్పుకుంటున్నారు కొందరు రౌడీషీటర్లు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతూ వారికి విద్యాబుద్ధులు చెప్పించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఫీజులు చెల్లించి కళాశాలలకు పాఠశాలలకు పంపిస్తున్నారు. కొందరు రౌడీషీటర్ల వలలో పడిన మైనర్లు, విద్యార్థులు మీరు చేసేదే హీరో ఇజమని భ్రమించి అమాయకంగా వీరికి కార్యకలాపాల్లో పాలుపంచుకుంటూ కేసులు పాలవుతున్నారు.

### మత్తు పదార్థాలకు బానిస చేస్తూ..

ఖమ్మం నగరంలోని కొన్ని టీ కేఫ్ లను అడ్డాగా చేసుకున్న కొందరు రౌడీషీటర్లు అక్కడికి వచ్చే విద్యార్థులను, మైనర్లను ఆకట్టుకుంటూ వారిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తూ వాటికి బానిసలను చేస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి, సిగరెట్లు, మద్యం అలవాటు అవుతున్న వీరు వాటి కోసం ఇంట్లోని నగదును తీసుకుని రావడం, లోన్ యాప్ లలో అప్పులు తీసుకొని ఇరుక్కునిపోవడం చోటు చేసుకుంటుంది. కేవలం మైనర్లు విద్యార్థుల మీదనే ఆధారపడుతూ తమ అవసరాలు తీర్చుకుంటున్న కొందరు రౌడీషీటర్లు సమాజంలో చీడపురుగుల్లా తయారయ్యారు.

### సెటిల్మెంట్లు.. బెదిరింపులు.!

ఖమ్మం నగరం నడిబొడ్డితోపాటు, నగర శివారు ప్రాంతాల్లో ఉన్న కొన్ని టీ కేఫ్ లలో భూ దందాలు, ఆర్థిక పరమైన లావాదేవీల సెటిల్మెంట్లు కొందరు రౌడీ షీటర్ లు నిర్వహిస్తున్నట్లు పలు ఆరోపణలు వెలివెత్తుతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించే వ్యక్తులు, ఫైనాన్స్ వ్యాపారం నిర్వహించే వ్యక్తుల సెటిల్మెంట్లు నిర్వహిస్తున్నారు కొందరు రౌడీషీటర్లు. అమాయకంగా కొందరు వీరి మాటలు నమ్మి అడ్వాన్సులుగా లక్షల రూపాయలు ఇచ్చి ఆపై పని కాకపోవడంతో నట్టేట మునిగిపోయామని లబోదిబోమంటున్నారు కొందరు బాధితులు. కొందరు రౌడీషీటర్ల అయితే డబ్బులు తీసుకుని బాధితులనే తిరిగి బెదిరింపులకు గురి చేయడం కొస మెరుపు.

### పోలీసుల కౌన్సిలింగ్.. అయినా మారని రౌడీషీటర్లు.

గత 3 ఏళ్లలో భూతగాదాలు, దౌర్జన్యాలు, సెటిల్మెంట్లు, గంజాయి రవాణా, విక్రయం వంటి అసాంఘిక కార్యకలాపాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న 225 మంది రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రతి ఒక్కరిపై టెక్నికల్ నిఘా కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. ఇటీవల నగర ఏసిపి రమణమూర్తి నేతృత్వంలో రౌడీషీటర్లను పిలిపించి నేర ప్రవృత్తి మార్చుకోవాలని, లేదంటే శిదీ యాక్ట్ కింద కేసులు పెడతామని కౌన్సెలింగ్ ఇచ్చారు.సత్ప్రవర్తనతో ఉండే వారిపై రౌడీషీట్ ఎత్తివేసే అవకాశం కూడా ఉందని తెలిపారు కొందరు రౌడీషీటర్లు భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, హవాలా, పేకాట, క్యాసినో దందా, డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. యువతను మత్తుకు అలవాటు చేసి తమకు పావులుగా వాడుకుంటున్నారని కూడా పోలీసులు గుర్తించారు.

### సోషల్ మీడియా హల్‌చల్

ఖమ్మం చుట్టుపక్కల రిసార్ట్‌లలో బర్త్‌డే పేరుతో మద్యం, సిగరెట్లతో రీల్స్ చేసి, తల్వార్లు తిప్పడం, పోలీసులకు వార్నింగ్ ఇచ్చే వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇలాంటి వాటిని చూసి కొందరు విద్యార్థులు, యువకులు ఆకర్షితులై తప్పుడు దారి పడుతున్నారని ఇటు తల్లిదండ్రులు అటు పోలీసులు కూడా ఆందోళన చెందుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి.

# ఇసుక రీచ్‌లు నడవాలంటే...

# సీతారామ చల్లగా ఉండాలి

## మొదటి పేజీ తరువాయి..

కొనసాగిస్తున్నారు. గిరిజన సొసైటీ పేరుతో రీచ్ దక్కించుకుంటున్న రైజింగ్ కాంట్రాక్టర్లు దొంగలు గా మారి సీతారామ మట్టి ,రాళ్లు పట్టపగలే భారీ భారీ యంత్రాలు,లారీలతో తరలించుకు పోతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గోదావరి తీరంలో నడుస్తున్న సుమారు 20 రీచ్ లకు అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెం వద్దనుంచే గ్రావెల్ దొంగలు లక్షల రూపాయల విలువ చేసే కెనాల్ మట్టి,బౌలర్స్ ఎటువంటి అనుమతులు లేకుండ అధికారుల కళ్ళు గప్పి రీచ్ లకు రవాణా చేస్తున్నారు.సీతారామ అధికారులు చల్లగా ఉంటే చాలు మాకు ఏ అడ్డు రాదు అని పగటిపూటే తమ దొంగతనం దర్జా గా కొనసాగిస్తున్నారు.సీతారామ ప్రాజెక్ట్ ను ఎన్ని రకాలుగా వాడే వీలుంటే అని రకాలుగా వాడుకుంటున్న ఇసుక వ్యాపారులు అన్ని రకాలుగా వాడుకుంటున్నారు. ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గా తెలంగాణ ప్రభుత్వం చెప్పుకుంటున్న సీతారామ పై ఇసుక దొంగలు చేస్తున్న దాష్టీకం ప్రాజెక్ట్ భవిష్యత్ పై తీవ్ర ప్రభావం చూపుతుంది అని స్థానికులు భావిస్తున్నారు. సీతారామ దొంగల పై ప్రాజెక్ట్ డి ఈ ఈ శ్రీనివాస్ ను ప్రభాతవార్త వివరణ కోరగా...డి ఈ ఈ శ్రీనివాస్‌మట్టి దొంగ తనాలు వాస్తవమే.సమాచారం తెలిసే లోపు పారిపోతున్నారు.ఏ ఇసుక రీచ్ కాంట్రాక్టర్ కు గ్రావెల్ తొలకాలకు అనుమతులు ఇవ్వలేదు. ఇప్పటికే కొందరు దొంగలు,మట్టి తరలుస్తున్న వాహనాల ఆధారాలు లభించాయి. సంబంధిత వ్యక్తులపై పోలీసులకు పిర్యాదు చేయనున్నాం.

# సైనికుల త్యాగాలతోనే మన దేశానికి నిత్య భద్రత

**అమర జవానుల ప్రాణ త్యాగం వల్లనే కార్గిల్ ప్రాంతం రక్షింపబడింది**

**కార్గిల్ విజయ్ దివాస్ స్ఫూర్తి కలకాలం కొనసాగాలి**

**జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్**

**వేడుకగా కార్గిల్ విజయ్ దివాస్ ఉత్సవం**

**విద్యా సామాజిక సేవకులను సత్కరించిన జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్**

ఖమ్మంక్రైమ్, ప్రభాతవార్త

దేశంలో సైనికుల త్యాగాలతోనే మనకు నిత్యం భద్రత ఏర్పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించగలుగుతున్నారని జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ తెలిపారు. స్థానిక ఎన్ ఎస్ సి కాలనీలోని ఫ్రీడమ్ పార్కులో ఆదివారం జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జిల్లా ఎస్పీ రామోజీ రమేష్ , జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, మాజీ సైనిక ఉద్యోగుల రాష్ట్ర అధికార



ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ తో కలిసి అమర జవాన్లకు ఘనంగా నివాళి అర్పించారు. ఎన్సిసి క్యాడట్లు, మాజీ సైనిక ఉద్యోగులు ఈ నివాళి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్గిల్ విజయ్ దివాస్ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ మాట్లాడుతూ అమర జవాన్ల ప్రాణ త్యాగంతోనే జమ్మూ కాశ్మీర్ లోని కార్గిల్ ప్రాంతం రక్షి ంపబడిందని తెలిపారు. మన జవాన్లు 60 రోజులపాటు శత్రువులతో గడ్డకట్టే చలిలో పోరాడి కార్గిల్ ప్రాంతాన్ని రక్షించారని, ఈ పోరాటంలో 567 మంది మన జవాన్లు అమరులయ్యారని వారి అమరత్వాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం జులై 26న కార్గిల్ విజయ్ దివాస్ ను దేశమంతటా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ ఎం అరుణ్ , రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ వరప్రసాద్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, వెటర్న్ సైనికుల జిల్లా ప్రతినిధి హనుమంతరావు, మాజీ సైనిక ఉద్యోగులు, వివిధ పాఠశాలల, కళాశాలల ఎన్సిసి క్యాడెట్లు , తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యా, సామాజిక సేవలు అందిస్తున్న ఫిట్ ఇండియా సంస్థ బాధ్యులు ఫర్హ సంభాని నగర్ స్కూల్ ప్రధానోపాధ్యా యులు గౌరీ, ఉపాధ్యాయురాలు సూర్యకుమారి, స్టేట్ అవార్డు గ్రహీత వార్డెన్ కోటపాటి రుక్మా రావు , నిర్మల హృదయ్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివారెడ్డి లను జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ రామోజీ రమేష్ శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడెట్లు నిర్వహించిన ఎన్సిసి విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# గిరిజన హాస్టళ్లలో నాణ్యమైన వసతులు కల్పించాలి : పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 26:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారితో కలిసి భోజనం చేశారు.

మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలకు బోనాలు.

**ఏన్కూరు గ్రామంలో ఘనంగా బోనాల సంబరాలు.**

*ఏన్కూరు,జులై 26, ప్రభాత వార్త :*

ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని ఊరూరా..గ్రామదేవతలకు బోనాల పండుగను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వ హిస్తున్నారు.గ్రామాలలో గ్రామ దేవతలకు బోనాలు అనగా..గ్రామ ప్రజలు తమ గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో స మర్పించే ఒక పండుగ.బోనం అనగా..భోజనం..లేదా నైవేద్యం అని అర్థం.మహిళలు అన్నం.. పాలు..బెల్లంతో వం డిన ప్రసాదాన్ని నైవేద్యము కోసం సిద్ధం చేసిన వంటకాలు.బోనాలు అనేది తెలంగాణలో ఆషాడ మాసంలో గ్రామ దేవతలను పూజించడానికి జరుపుకునే ప్రముఖ పండుగ.మండల కేంద్రమైన ఏనుకూరులో బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి.ఉదయాన్నే గ్రామ దేవతలైన ముత్యాలమ్మ తల్లికి..బొడ్రాయికి..పోతురాజుకి..కట్ట మైసమ్మ తల్లికి మహిళలు..చిన్నారులు..పెద్ద ఎత్తున పాల్గొని నెత్తిపై నీళ్ల బిందెలను ఎత్తుకొని ఊరేగింపుగా..మేళ తాళాలతో..కోలాట నృత్యాలతో జలాభిషేకం నిర్వహించారు.ఏన్కూరు గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్.బీ. ఐ )బ్యాంకు పక్కన ఉన్న బజార్ నుంచి..మహిళలు సంప్రదాయ సిద్ధంగా కొత్త కుండలను శుభ్ర పరచి పసుపు.. కుంకుమలతో అందంగా అలంకరించి తమ ఇళ్లలో పాలు పొంగిళ్లతో బెల్లం..బియ్యం..పాలు..నెయ్యి వంటి పదా ర్థాలతో చేసిన ప్రసాదాన్ని మట్టి కుండలో ఉంచి వేపాకులు..మరియు దీపంతో అలంకరించి బోనాలను తలపై పె ట్టుకొని..బ్యాంకు బజార్ నుంచి ఊరేగింపుగా బయలుదేరి శ్రీ కోదండ రామాలయం వద్దకు చేరుకొని శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారికి మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ కోదండ రామాలయం నుండి మహి ళలు బోనాలతో బయలు దేరి మేళతాళాలు..మంగళ వాయిద్యాల నడుమ..ఊరేగింపుగా నడుచుకుంటూ..కోలా ట నుత్యాలతో..చెరువు బజార్ లో ఉన్న ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని..అమ్మవారి గుడి చుట్టూ ప్రదక్షి ణలు చేసి అమ్మవారికి..కొబ్బరికాయలు కొట్టి..పసుపు..కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి బోనాలు మహా ప్రసాదం స మర్పించారు.అదే విధంగా అక్కడనుండి మహిళలు బయలు దేరి..చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లి వద్దకు చేరుకొని అమ్మవారి చుట్టూ తిరిగి కొబ్బరికాయలు కొట్టి..పసుపు కుంకుమలు చల్లి..అమ్మవారికి మొక్కులు చెల్లిం చుకున్నారు..అక్కడ నుండి ఊరేగింపుగా మహిళలు సామూహికంగా బొడ్రాయి వద్దకు చేరుకొని..పసుపు..కుంకు మ చల్లి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యాలు సమర్పించారు.ఆ పక్కనే ఉన్నటు వంటి పోతురాజు స్వామి వారికి..ప్ర త్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడ నుండి మహిళలు బయలుదేరి పాటిమీద ఉన్న ముత్యాలమ్మ తల్లి దగ్గరకు చేరుకొని..అమ్మవారి చుట్టూ తిరిగి..కొబ్బరికాయలు కొట్టి పసుపు..కుంకుమ చల్లి..అమ్మవారికి మొ క్కులు చెల్లించుకున్నారు.ఈ ఆషాడ మాసం బోనాలు పండుగ సందర్భంగా..గ్రామములో ఆధ్యాత్మిక వాతావరణ ము నెలకొంది.ఈ కార్యక్రమంలో ఎస్. బీ.ఐ బ్యాంకు బజార్ గ్రామస్తులు పేలప్రోలు గోపి,గాజుల నరసింహారావు, మామిళ్ల నాగభూష ణం,పోతిన్ని నరసింహారావు,మామిళ్ల నరసింహారావు,ముదిగొండ పుల్లయ్య,మిరియాల



నాగ బాబు,పోతిన్ని రాం బాబు,కూరాకుల కోటేశ్వరరావు,మిరియాల నరేష్,అక్కసాని వెంకటేశ్వర్లు,నల్లబోతుల రమే ష్,మిరియాల నరసింహారావు,శ్రీరాముల ప్రకాశం,శ్రీరాముల వెంకటకృష్ణ,నల్లబోతుల రాము,మహిళలు,చిన్నారు లు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ ఉద్యమాలలో యువతదే కీలక పాత్ర

**ఏన్కూరు గ్రామంలో మహమ్మద్ రజబ్ ఆలీ భవనము నందు మండల మహాసభ.**

**ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు జాగర్లమూడి రంజిత్ కుమార్.**

*ఏన్కూరు, జూలై 26, ప్రభాతవార్త :*

దేశ ఉద్యమాలలో యువతదే కీలకపాత్ర అని ఏ.ఐ.ఎస్.ఎఫ్ మాజీ జాతీయ నాయకులు జాగర్లమూడి రంజిత్ కు మార్ అన్నారు.అఖిలభారత యువజన సమాఖ్య(ఏ ఐ ఎస్ ఎఫ్ )ఏన్కూరు మండల మహా సభ..మండల కేంద్ర మైన ఏనుకూరులోని మహమ్మద్ రజబ్ అలీ భవనము నందు జరిగింది.ముందుగా జెండా ఆవిష్కరణను ఏఐ ఎ స్ ఎఫ్ మాజీ జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం అమరనేని అరుణ్ అ ధ్యక్షతన మండల మహాసభ నిర్వహించారు.ఈ మండల మహాసభకు ముఖ్య అతిథిగాఏఐఎస్ఎఫ్ మాజీ జాతీ య నాయకులు..సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ..భారత దే శంలో జరిగిన ఉద్యమాలన్నిటికీ యువతే ప్రాణం పోశారని..నాడు స్వాతంత్రం ఉద్యమములో భగత్ సింగ్ లాంటిఎంతో మంది యోధాన యోధులు స్వతంత్ర సంగ్రామం సాగించి భారతదేశ స్వాతంత్ర పోరాటలతో స్వాతంత్రాన్ని సాధించారని..తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా ఎక్కువమంది యువకులే ఉన్నారని..నాడు వేల ఎకరాలు పంచిన పోరాటంలో కూడా యువత కీలకపాత్ర వహించారని..తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమంలో మన ఉద్యో గాలు మనకు రావాలని చేసిన ఉద్యమం అజరామమని..భారతదేశంలో జరిగిన ఏ ఉద్యమమైన యువతే నడిపా రని ఆయన అన్నారు.భవిష్యత్తులో గతంలో జరిగిన ఉద్యమాలను నెమరువేస్తూ..యువత హక్కులను సాధించా లని కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి యువకులకు అనుసరిస్తున్న విధానాలపై ప్రస్తుత యువ నాయకత్వం దృష్టి సారించాలని ఇచ్చిన హామీలు నెరవేరేంతవరకు పోరు సాగించాల్సినటువంటి అవసరం ప్రస్తుత యువతకి ఉందని ఆయన అన్నారు.డ్రగ్స్..గంజాయి..మత్తు పదార్థాలపై యువత చైతన్యవంతులు చేయాలని..సమ సమాజం పట్ల మెరుగైనటువంటి అవగాహన ఉన్నటువంటి యువత నాయకత్వాలలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.యు వత తలుచుకుంటే దేశ విద్యా శాఖ మంత్రి నైనా రాజీనామా చేయించగల సత్తా ఉందని..యువత సాధించలేనిది ఏమీ లేదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం మండల నూతన కమిటీని 15 మంది సభ్యులుగా ఎ న్నుకున్నారు.మండల అధ్యక్షులుగా బండి భీమేష్..మండల కార్యదర్శిగా అమరనేని అరుణ్ ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బానోతు రాంబాబు,ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ మద్దోజు శ్రావణ్ కుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్,బండ వీరభద్రం,అంజి,గోపి,తది తరులు పాల్గొన్నారు.



# తాళ్లగూడెం లో వైభవంగా ఆషాడ మాస బోనాల వేడుకలు

**బోనాలు సమర్పించిన మహిళలు భక్తులు, గ్రామస్తుల ప్రత్యేక పూజలు**

**బోనాల వేడుకలతో తాళ్లగూడెంలో కోలాహలం, ఆధ్యాత్మిక వాతావరణం**

*కామేపల్లి,జూలై 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో ఆదివారం బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఆషాడ మాసం ను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తులు బోనాల వేడుకలను సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో కోలాహలంగా జరుపుకున్నారు.మహిళలు లక్ష్మీ మ్మ తిరుపతమ్మ గోపయ్య స్వామి,గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు.తొ లుత మహిళలు బోనాలు తలపై ఎత్తుకొని గ్రామ



పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. లక్ష్మీ మ్మ తిరుపతమ్మ గోపయ్య స్వామికి బోనాలు సమర్పించారు. బోనాల వేడుకల తో గ్రామంలో కోలాహలం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం, పండుగ వాతావరణం సంతరించు కుంది. కాగా వేడుకలు గత ఏడాది కంటే ఈ ఏడాది రెట్టింపు ఉ త్సాహంతో ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండాలని, గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి స్తూ పూజలు నిర్వ హించడం జరిగింది.

# టి యు జెఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బండి వెంకట్ గౌడ్ నియామకం

*కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:*

తెలంగాణ ఉద్యమకారుల సంయుక్త కార్యాచరణ కమిటీ ( టి యు జె ఎ సి )రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కామేపల్లి కి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బండి వెంకట్ గౌడ్ నియమితులయ్యారు.టి యు జెఏసి వ్యవస్థాపకులు, రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆదివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.బండి వెంకట్ కు బాధ్యతలు ఇవ్వడం పట్ల జేఏసీ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా తెలంగాణ



ఉద్యమకారులు, కళాకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు వెంకట్ గౌడ్ ను అభినందించారు. బాధ్యతలను విజయవంతంగా నిర్వహిం చి తెలంగాణ ఉద్యమ లక్ష్యాల సాధనకు మరింత సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు గాజుల యాదగిరి,అనుముల రవీందర్, భూక్యా వెంకన్న,మొతుకూరి మల్లేష్ ,కృష్ణయ్య, యాద




# యానంబైల్ రేంజ్‌లో అక్రమ కలప రవాణా పట్టివేత...

**అక్రమ నరికివేతపై అప్రమత్తంగా ఉండండి:**

**జిల్లా అటవీ అధికారి**

*లక్ష్మీదేవిపల్లి, జూలై 26 ప్రభాతవార్త:*

కిన్నెరసాని వన్యప్రాణి విభాగంలోని యానంబైల్ రేంజ్ అటవీ సిబ్బంది శనివారం రాత్రి గస్తీ సందర్భంగా అక్రమంగా బిల్లుడు కలప దుంగలను తరలిస్తున్న మహీంద్రా బొలెరో వాహనాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్ల సహకారంతో నిర్వహించిన ఈ తనిఖీల్లో వాహనాన్ని సీజ్ చేసి, సంబంధిత అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు



తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ... “ఈరోజు నాశనమైన అడవిని ఒక తరం కాలంలో తిరిగి సృష్టించలేం. ప్రతి చెట్టును కాపాడితేనే ప్రతి జీవిని, భవిష్యత్ తరాలను కాపాడినట్లవుతుంది. అడవులను రక్షి ంచడం అంటే నీటిని, వాతావరణాన్ని, మానవ జీవితాన్ని రక్షి ంచడమే“ అని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ పేర్కొన్నారు. ఒక్క చెట్టును నరికివేయడం అంటే కేవలం కలపను కోల్పోవడం మాత్రమే కాదని, పక్షులు, పురుగులు, అడవి జంతువుల నివాసాలను ధ్వంసం చేయడమేనని పేర్కొన్నారు. చెట్ల నరికివేత, అటవీ ఆక్రమణలతో జీవవైవిధ్యం దెబ్బతింటుందని, భూగర్భజలాలు తగ్గిపోవడం, నేల కోత, ఉష్ణోగ్రతలు పెరగడం, కరువు, అటవీ అగ్నిప్రమాదాల ముప్పు అధికమవుతాయని హెచ్చరించారు. చెట్ల నరికివేత, అటవీ భూముల ఆక్రమణ, అక్రమ కలప రవాణా, వేట, ఉచ్చులు, ఆయుధాలు లేదా అడవుల్లో అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, అడవుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని జిల్లా అటవీ అధికారి స్పష్టం చేశారు.

# సాతానిగూడెం దళిత కాలనీలో సర్వే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ**

*కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామం లోని దళిత కాలనీలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ కాలనీలో 150 దళిత కుటుంబాలు నివసిస్తున్నాయని,ఐదు కు టుంబాలకు పక్కా ఇల్లు లేవని తెలిపారు.సెంటు భూమి లేని కుటుంబాలు 100 వ్యవసాయ కూలీలపై ఆధారపడి తమ జీవనాన్ని సాగిస్తున్నారని తెలిపారు.స్మశాన వాటిక ఉన్న వారికి సరిపడలేదని దీంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్న వారికి కనీస వేతనం 300 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని,చాలీ చాలని వేతనంతో కుటుంబాలు గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి కనీస బస్సు సౌకర్యం కూడా లేదని, మైక్రోఫైనాన్స్ తీసుకొని చాలా కుటుంబాలు ఇబ్బందుల పాలు అవుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ బాదావత్ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య,కార్మిక సంఘం మాజీ మండల నాయకులు రాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలి

## టి ఏ జి ఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ జనరల్ బాడీ సమావేశం మడకం నాగేశ్వరావు అధ్యక్షతన ఆదివారం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం



పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ని మాట్లాడుతూ గత 1985 సంవత్సరం నుండి సాగు చేస్తున్న భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని దానికి ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇవ్వాలని అన్నారు ఇంకా త్రాగునీరు సాగునీరు విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలని అంగనవాడి కేంద్రం ఉన్నప్పటికీ టీచర్ లేరని ఆ గ్రామంలో చదువుకున్నటువంటి వారికి అవకాశం కల్పించాలని కోరారు అదేవిధంగా వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని ఇవ్వకపోవడం వలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తు చేశారు ఫారెస్ట్ అధికారులు వేధింపులు ఆపాలని భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ సభ్యుడు సున్నం వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యుడు అపక రంగయ్య గ్రామ పటేల్ వెట్టి ఇరమయ్య కుంజం లక్ష్మణ్ సోడి ఇరమయ్య కన్నయ్య నందయ్య ఐతయ్య జోగయ్య పాల్గొన్నారు

# నీట్ పేపర్ లీకేజీ వల్ల నష్టపోయిన విద్యార్థులకు పరిహారం చెల్లించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

నీట్ పేపర్ లీకేజీ వల్ల నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎల్ ఎల్ బి విద్యార్థిని పూజారి ప్రవల్లిక డిమాండ్ చేశారు కాంగ్రెస్



పార్టీ మాజీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సీనియర్ పార్టీ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విద్యార్థుల సమావేశం ఆదివారం జరిగింది ఈ సమావేశంలో ప్రవల్లిక మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వల్ల తాను కూడా నష్టపోయానని గత నాలుగు సంవత్సరాలుగా నీట్ పేపర్ లీకేజీ వల్ల అనేకమంది విద్యార్థులు నష్టపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు నీట్ పరీక్షలు సక్రమంగా జరగాలంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకు గోపాలకృష్ణ కొలగని అంజిబాబు విద్యార్థులు యువత పాల్గొనారు

# దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

తాను విధులు నిర్వహిస్తుండగా సున్నం బట్టి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తనపై దుర్భాషలాడి దాడి చేశాడంటూ దుమ్ముగూడెం విద్యుత్ శాఖకు చెందిన జేఎల్ఎం రాజేష్ ఆదివారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు లైన్ చెకింగ్ లో భాగంగా ప్రగల్లపల్లి పంచాయతీ సున్నం బట్టి గ్రామంలో విధులు నిర్వహిస్తుండగా అక్రమంగా విద్యుత్తును వెల్డింగ్ మిషన్ కొరకు వినియోగిస్తున్న ఒక ఇంటికి కరెంటు పోల్ పై కనెక్షన్ కట్ చేస్తుండగా తనపై దాడి చేశారని వీడియో తీస్తుండగా సెల్ ఫోన్ లాక్కొని పగలగొట్టారనీ తనపై తన అసిస్టెంట్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జేఎల్ఎం దుమ్ముగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు

# విద్యార్థుల్లో క్రమశిక్షణ ఉన్నత విద్య దేశాభివృద్ధికి పునాది

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

మండలంలోని గౌరారం గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను (ఏజీఎచ్ యస్) స్థానిక సర్పంచ్ శ్యామల రవివర్మ ఆదివారం సందర్శించి విద్య బోధన మరియు భోజన మెనూ తెలుసుకోవడంతో పాటు విద్యార్థినులకు విలువలతో కూడిన జీవితాన్ని నిర్మించుకునే దిశగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రవివర్మ విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించి వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశారు



అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది కేవలం మార్కుల కోసం మాత్రమే కాదు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడానికి కూడా ఎంతో అవసరం అని గౌరవం ప్రతిభ నిజాయితీ మంచితనం వినయం తెలివితేటలు, సృజనాత్మకత నైతిక విలువలు ధర్మం ప్రతి విద్యార్థి జీవితానికి బలమైన పునాదులు కావాలి అని అన్నారు క్రమశిక్షణ సమయపాలనను జీవితంలో అలవర్చుకోవాలని సూచించారు ప్రతి విద్యార్థి తన జీవితానికి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిలకడైన పట్టుదలతో కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని తెలిపారుసమాజం పట్ల బాధ్యత సేవాభావం మానవత్వం వంటి విలువలు ప్రతి విద్యార్థిలో ఉండాలని భవిష్యత్తులో జ్ఞానవంతులుగా మాత్రమే కాకుండా బాధ్యతగల పౌరులుగా ఎదిగి గ్రామం రాష్ట్రం దేశ అభివృద్ధికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా విద్యార్థులందరూ పలు అంశాలపై ప్రతిజ్ఞ చేశారుగ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇటువంటి విలువల ఆధారిత కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ విద్యార్థుల్లో నైతికత బాధ్యత నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ శ్యామల రవివర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్థులు కట్టోజు రామకృష్ణ కణితి అభిలాష్ పిఈటి రవీందర్ వార్డెన్ ఏయన్ యం టీచర్స్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

భద్రాచలం, జూలై 26 (ప్రభాతవార్త):

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఆవాస విద్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంప్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శిబిరంలో డా. వీర్లపాటి సుధాకర్, డా. పిన్నింటి రాజశేఖర్, డా. వీర్లపాటి రీతేష్, డా. వీర్లపాటి ప్రణుషా, డా. వి.ఎల్.సి.హెచ్. సింధూరా, డా. మోనిక, డా. తేజస్వి గడ్డే తదితర వైద్యులు విద్యార్థులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్, ఐటీసీ యూనిట్ హెడ్ చెంగాలరావు, పార్టీ నాయకులు నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, దరపునేని రాంబాబు, కొప్పుల శ్రీను, యువ నాయకులు గాడి విజయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు






# రైతు వేదికలో మూడు రోజుల విత్తన మేళా

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

## వ్యవసాయ శాఖ అధికారి శంకర్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేటి నుంచి మూడు రోజులపాటు విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సూచించిందని ఆయన పేర్కొన్నారు. తక్కువ కాలంలో అధిక దిగుబడినిచ్చే చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే విత్తన మేళాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల రైతులకు విజ్ఞప్తి చేశారు.



# రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన అజీమ్‌కు ఘన సన్మానం

సారపాక, ప్రభాత వార్త:

భద్రాచలం రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అజీమ్‌ను సారపాకకు చెందిన ముస్లిం కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సాధారణ కార్మికుడిగా తన



ప్రస్థానాన్ని ప్రారంభించి రోటరీ క్లబ్ అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన అజీమ్ ప్రయాణం ఎంతోమందికి ఆదర్శప్రాయమని కొనియాడారు. మారుమూల గ్రామం నుంచి వచ్చినప్పటికీ చిన్ననాటి నుంచే సేవాభావంతో ముందుకు సాగుతూ, మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని భద్రాచలంలో ప్రజాదరణ పొందిన నాయకుడిగా ఎదిగారని తెలిపారు. పార్టీ పరంగా కూడా పలు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తమ కమ్యూనిటీకి గర్వకారణమని, ఆయనకు చేస్తున్న ఈ సన్మానం ఆయన సేవలకు గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అజీమ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు .అనం తరం అజీమ్‌ను పూలదండలు, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు షేక్ అబ్దుల్ సలీం, మేవా కమిటీ సభ్యులు మొహమ్మద్ ముస్తఫా, జహీర్ భాషా, మొహమ్మద్ సోహెల్ పాషా, సైదుద్దీన్, ఇమ్రాన్, ఎడియుల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు సాబీర్, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రం తరపున వ్యవస్థాపక అధ్యక్షుడు శివ నాగ స్వామి ఐదువేల రూపాయల స్కాలర్షిప్ ను అందించారువిద్యా దీవెన కార్యక్రమం కింద భద్రాచలంకు చెందిన గీతామాధురి కి పదవ తరగతిలో 583 మార్కులు సాధించి టాపర్ గా నిలిచినందుకు గత సంవత్సరం 5000 రూపాయలు స్కాలర్షిప్ ను చిన్న అరుణాచల క్షేత్రం అందించింది తాజాగా ఇంటర్లో మొదటి సంవత్సరంలో 470 మార్కులకి 467 మార్కులు సాధించి ఖమ్మంలో టాపర్గా నిలిచిన గీతా మాధురికి మాట ఇచ్చిన ప్రకారం రెండో సంవత్సరం కూడా 5000 రూపాయల స్కాలర్షిప్ నోట్ బుక్స్ ను అందించారు ఈ సందర్భంగా శివ నాగ స్వామి మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించేందుకు చిన్న అరుణాచలం తరఫున స్కాలర్షిప్ అందిస్తూ ప్రోత్సాహాన్ని ఇస్తున్నట్లు ఆయన తెలిపారు

## శ్రీ విజయశాంభవి అమ్మవారికి ఆషాడ మాస బోనాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వా**



**పాల్వంచ టౌన్, జూలై 26 ప్రభాతవార్త:** పాత పాల్వంచలోని శ్రీ విజయశాంభవి అమ్మవారి దేవాలయంలో ఘనంగా ఆషాడ మాస బోనాల మహోత్సవాలు నిర్వహించారు. పాత పాల్వంచ 46వ డివిజన్ పరిధిలోని రజక బజారులో ఉన్న దేవాలయంలో ఆదివారం బోనాల పూజలు ఘనంగా నిర్వహించారు.ఆ ప్రాంతంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రదర్శన చేశారు. ఈ ప్రత్యేక పూజల్లో డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. బోనాలు ఎత్తుకొని ప్రదర్శనలో పాల్గొన్నారు. అమ్మవారి కృప అందరికీ కావాలి ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జగన్మాత అమ్మవారి కృప సకల జనావళికి కావాలని అందరూ అమ్మవారిని భక్తితో కొలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బోనాల ఉత్సవాల నిర్వాహకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడటం లేదు

**నీటిని వృధా కానివ్వద్దు**

**పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వా ల**



**పాల్వంచ, జూలై 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు పడటం లేదని తీవ్ర వర్షాభావ పరిస్థితి ఏర్పడిందని నిల్వ ఉన్న నీటిని వృధా కానివ్వకుండా రైతులు జాగ్రత్తలు వహించాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీ.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాత పాల్వంచలోని చింతలచెరువు ఆయకట్ట రైతులకు చెరువులోని నీటిని కొత్వాల విడుదల చేశారు. వర్షాలు పడాలని రైతులు పాత పాల్వంచలోని బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, మైసమ్మ తల్లి, దేవాలయాల్లో పూజలు చేశారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరి పంట వేసే రైతులు ప్రత్యామ్నాయ పంటలు పండించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, రైతులు, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, కొండం వెంకన్న గారు, వనమా చిన్న బాబు, యాటా వీరయ్య, బొద్దు రాములు, నరసింహారావు, గురుమూర్తి, యాటా బాలాజీ, వజ్జల రాము, బూసి శ్రీను, ధర్మరాజుల రమేష్, యాటా నాని, బొందిల బాలాజీ, సయ్యద్ కరీం, నీరుడు వెంకన్న పాల్గొన్నారు.

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ శాఖ అధికారి బాబురావు**

**కొత్తగూడెం, జూలై 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, పంటల దిగుబడిని పెంచడం లక్ష్యంగా "విత్తన మేళా-2026" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుని, వ్యవసాయ శాఖ సూచించిన పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన విత్తన విక్రయ కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేపట్టడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించవచ్చన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మండలాల వారీగా ఏర్పాటు చేసిన విత్తన విక్రయ కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్‌పై బ్యాచ్ నంబర్, గడువు తేదీ, మొలక శాతం తదితర వివరాలను పరిశీలించాలని సూచించారు. రైతులు తమ ప్రాంతంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి స్థానిక పరిస్థితులకు అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. కంది, పెసర, మినుము, శనగ, జొన్న, సజ్జ, కొర్రలు తదితర పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా ప్రభుత్వం గుర్తింపు పొందిన లైసెన్స్ కలిగిన విక్రయ కేంద్రాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాల కొనుగోలు అనంతరం బిల్లు భద్రపరచుకోవాలని సూచించారు. విత్తనాలకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే వెంటనే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ప్రతి రైతు "విత్తన మేళా-2026"ను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ హామీలు అమలులో విఫలం

**తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన ఎదుగుతుంది**

**డాక్టర్ గడల శ్రీనివాసరావు**






**కొత్తగూడెం, జూలై 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని జనసేన పార్టీ రాష్ట్ర నాయ కుడు, రాష్ట్ర చేరికల కమిటీ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, వైద్య ఆరోగ్యశాఖ మాజీ సంచాలకుడు డాక్టర్ గడల శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం కొత్తగూడెంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన 42 పేజీల మేనిఫెస్టోలో 400కు పైగా హామీలు ఇచ్చి, రెండున్నరేళ్ల గడిచినా వాటిలో కనీసం 20 శాతం కూడా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ముందుగానే అంచనా వేసి రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యూరియా బుకింగ్ యాప్ రైతులకు ఇబ్బందిగా మారిందని, మూడు నిమిషాల్లోనే యాప్ మూసివేయబడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాడకుండా కాంగ్రెస్‌కు బీటీమ్‌లా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ జిల్లాలోని ప్రధాన సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా నివారణ చర్యలు, ఫాగింగ్, స్ప్రేయింగ్, దోమతెరల పంపిణీలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించిందని, ఆదివాసీల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పోడు భూముల సమస్యను ప్రభుత్వం పరిష్కరించకుండా ఆదివాసి గిరిజన మహిళలపై దాడులు జరగడం ఖండనీయమని అన్నారు. జీవనోపాధి కోసం సాగు చేస్తున్న గిరిజనులను వేధించడం తగదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త పరిశ్రమలు తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైందని, కేటీపీఎస్ రెండో దశను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో జనసేన పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతోందని, రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో విజయాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 2న దమ్మపేటలో నిర్వహించనున్న జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో జనసేన రాష్ట్ర నాయకులు రాము యాదవ్, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి ఉమిరియాల రామకృష్ణ, సత్తుపల్లి నరేష్, జిల్లా నాయకులు సాదిక్, వీర మహిళ దివ్య, మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్, వేణు, రహీం, ఉశికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకం

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

**కొత్తగూడెం, జూలై 26 ప్రభాతవార్త:** యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ నిర్వహించిన వికసిత్ వైబ్రంట్ విలేజ్ కార్యక్రమం-2026లో పాల్గొన్న యువతతో నేడు వర్చువల్ విధానంలో సంభాషించారు. దేశవ్యాప్తంగా 245 జిల్లాలకు చెందిన 5,000 మందికి పైగా మై భారత్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత దేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి తమ అనుభవాలను నమోదు చేసి, సామాజిక మాధ్యమాల ద్వారా ఇతరులతో పంచుకోవాలని, తద్వారా జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని ప్రధానమంత్రి సూచించారు. హైదరాబాద్ మై భారత్ కేంద్రానికి చెందిన భవ్య, ఉత్తరకాశీలోని హర్షిల్ లోయను సందర్శించిన తన అనుభవాలను



పంచుకుంటూ, అభివృద్ధి మరియు మెరుగైన మౌలిక సదుపాయాల వల్ల సరిహద్దు గ్రామాల్లో చోటుచేసుకున్న మార్పులను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి, ఒకప్పుడు దేశంలోని చివరి గ్రామాలుగా భావించిన సరిహద్దు గ్రామాలు నేడు దేశంలోని తొలి గ్రామాలుగా గుర్తింపు పొందుతున్నాయని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనకు దోహదపడే ఇటువంటి అనుభవాధారిత కార్యక్రమాల్లో యువత మరింత చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యువత, జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామ రెడ్డి, మేరా యువ భారత్ నోడల్ అధికారి కమరతపు భాను చందర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రధానమంత్రి నిర్వహించిన ఈ వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాములేరు వాగుపై ఇసుక మాఫియా కన్ను !

**మంగళిగుట్టలో మేటల తొలగింపు**

**ముసుగులో ఇసుక దోపిడీ! ..**

**పట్టా భూముల పేరుతో వాగుపై పడ్డవైనం! ..**

**నిబంధనలకు నీళ్లు ..! ..**

**పెద్దేతున్న గోతులు.. వ్యవసాయం యోగ్యనికేనా...?**





**ములకలపల్లి, జులై 26 ప్రభాతవార్త :** సహజ వనరులను పరిరక్షించాల్సిన అధికారులు నిమ్మకు నిరేతినట్టు వ్యవహరించడంతో పాములేరు వాగుపై కొంతమంది అక్రమార్కుల కన్ను పడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం, తాళ్లపాయ పంచాయతీ మంగళిగుట్ట గ్రామ పరిధిలో టీజీఎండిసీ అనుమతుల పేరుతో గత కొద్దిరోజులుగా పాములేరు వాగుపై కొంతమంది అక్రమార్కులు చేస్తున్న హడాహుడి ఆ ఆరోపణలకు బలం చేకూర్చేలా ఉంది. గిరిజన రైతుల భూముల్లో "ఇసుక మేటలు తొలగిస్తున్నాం" అనే నెపంతో పాములేరు వాగునుంచి ఇసుకను తొలి గుట్టలుగా రాసులు పోస్తుండ డంతో స్థానికలుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది.

### నిబంధనలు నీటి మూటలేనా ..!

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక మేటల తొలగింపు చేపట్టేముందు మైనింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపాలి. సరిహద్దులు ధ్రువీకరంచి , తవ్వకాలు జరిపే ప్రాంతంలో పారదర్శకత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలోనే పనులు ప్రారంభించాలి. కానీ, మంగళిగుట్టలో నిబంధనలకు విరుద్ధంగా సరిహద్దు గుర్తింపు లేకుండా, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండానే ఇసుక డంపింగ్ పనులను మొదలు పెట్టడం వివాదాస్పదం మారింది.

### పట్టా భూముల పేరుతో వాగుపై పడ్డారా..?

ఇసుక మేటలు తొలగించేందుకు అనుమతులు పొందిన భూముల్లో ఇసుక నాణ్యత అంతఅంత మాత్రంగా ఉండటంతో అక్రమార్కుల కన్ను పక్కనే ఉన్న పాములేరు పడింది. పూర్తి అనుమతులు రాకుండానే రాత్రింబావళ్ళు వాగు నుంచి ఇసుకను ఒడ్డుకు చేర్చి పట్టా భూముల్లో రాసులుగా పోసి ఇసుక మేటలుగా నమ్మబాలికెందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### భారీ గోతులు.. వ్యవసాయ యోగ్యనికేనా......?

ఇసుకను తొలగించేందుకు సుమారు 10 నుంచి 15 మీటర్ల గోతులు తవ్వి ఇసుకను తోడిస్తున్నారు. ఆ భూమి వ్యవసాయ భూమి అయితే భవిష్యత్తు లో వ్యవసాయానికి ఎలా యోగ్యంగా ఉంటుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. టిజి ఎండిసి నిబంధనల ప్రకారం కేవలం భూముల పై కొట్టుకోచ్చిన ఇసుక మెటలను మాత్రమే తొలగించాల్సి ఉంటుంది. పెద్ద ఎత్తున లోతుల్లో నుంచి ఇసుక నిల్వలు ఉండేది వాగుల్లో పరివాహక ప్రాంతంలోనే అని ఆ వారు తవ్వుతున్నది పట్టా భూమి కాదని వాగుల నుంచి అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### అక్రమైతే చర్యలు తీసుకుంటా.... !

ఈ విషయమై స్థానిక తహసిల్దార్ స్వాతి భిందు ను " ప్రభాతవార్త " వివరణ కోరగా.... ఇసుక మేటల తొలగింపు విషయం లో తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పుకోచ్చారు. ఒకవేళ వాగులో నుంచి అక్రమంగా తొలే విషయాన్ని పోలీసులు ధ్రువీకరించి తన వద్దకు తీసుకు వస్తే మేజిస్ట్రేట్ హోదా లో చర్యలు తీసుకుంటానని తాపీగా చెప్పడం గమనార్హం.

### ఏజన్సీ చట్టాలను గౌరవించాలి...

**సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసి**

**మండల కార్యదర్శి. కుంజా కృష్ణ**



మండల అధికారులకు ఏజన్సీ చట్టాలంటే గౌరవం లేదు. చట్ట ప్రకారం ఏజన్సీలో ఏ పని చేయాలన్న పిసా గ్రామసభ నిర్వహించాల్సి ఉంటుంది. గతం లో కూడా ఇసుక తొలగింపు పేరుతో గిరిజన రైతులు మోస పోయారు. కొంతమంది దళారులు గిరిజన రైతులను నమ్మించి మెటల తొలగింపుకు అనుమతులు తీసుకోని వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుకను దోచుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుతం మంగలిగుట్ట లో జరిగు తుందంతా నిబంధనలకు విరుద్ధం. కనీసం పిసా గ్రామ నిర్వహించకుండా అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. తక్షణమే ఐటిడిఎ పిఓ స్పందించి వాగు నుంచి జరుగుతున్న ఇసుక డంపింగ్ ను నిలిపివేయించి నిబంధనల ప్రకారం ఇసుక మెటల తొలగింపు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 26 ప్రభాతవార్త:** కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్య క్రమానికి అన్ని శాఖల జిల్లా అధి కారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్య లకు సంబంధించిన అంశాలపై ఖిత పూర్వక ఫిర్యాదులను సమర్పించా లని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ప్రపంచ గిరిజన దినోత్సవానికి భారీగా తరలిరండి

**ఆగస్టు 9 వేడుకల గోడపత్రికల ఆవిష్కరణ**



**చుంచుపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో ఆగస్టు 9న చుంచుపల్లి తండా వేదికగా నిర్వహించనున్న ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకలకు సంబంధించిన గోడపత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. జిల్లా ఇన్‌చార్జి మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు లంబాడీలు వేలాదిగా తరలివచ్చి పాల్గొనాలని పిలుపునిచ్చారు. గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు పెసా చట్టం, 1/70 నిబంధనలు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గవర్నర్, రాష్ట్రపతికి ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించి ఏజెన్సీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్లను పునరుద్ధరించాలని, దీనిపై గిరిజన సలహా మండలి (టీఏసి)లో ఏకగ్రీవ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రద్దయిన జి.ఓ. నెం.3కు బదులుగా చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేయాలని, ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి గిరిజన ఖాళీలను భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, న్యాయవాది నవీన్ నాయక్, కిషన్ నాయక్, రమేష్, వెంకటి, యోగి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**యూనిఫామ్‌ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



**లక్ష్మీదేవిపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** లక్ష్మీదేవిపల్లి, మండలం ఎదురుగడ్డలో ఆటో డ్రైవర్లకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ యూని ఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో డ్రైవర్లంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని, వారు నిత్యం ప్రజలకు సేవలందిస్తూ కుటుంబాలను పోషిస్తున్న కష్టజీవులని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ కృష్ణ నాయక్, పోల్ రమేష్ నాయక్, బలరాం, పోల్, ఎదురుగడ్డ సర్పంచ్ అరుణ్, రతన్ వెంగళరావు, జనార్ధన్, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు రాజు, సూరిబాబు, రవి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలంపాడులో భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాలు



**ములకలపల్లి జులై 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని భక్తులు, మహిళలు ఆధ్యాత్మిక చింతనతో అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా బోనాలు సిద్ధం చేసిన మహిళలు, వాటిని నెత్తిన పెట్టుకుని మేళతాళాలు, నడుమ నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం (బోనం) సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పొడియం శ్రీను, మడకం నాగరాజు, మడకం రాముడు, పొడియం వెంకటేష్, చంటి, మడకం వెంకటేష్‌లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో జనసేన నిర్మాణాన్ని బలోపేతం చేస్తాం

### రాబోయే ఎన్నికల్లో సత్తా చాటుతాం

### జనసేన జనసేన ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గడల శ్రీనివాస్ రావు



మధిర జూలై 26 ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసేందుకు నిర్మాణాత్మక కృషి చేస్తామని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు నాయకుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన ప్రజల మద్దతుతో ప్రజాసంక్షేమం కోసం కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీగా పోటీ చేసిన 21 స్థానాల్లో విజయం సాధించి సత్తాను నిరూపించిందని అన్నారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసే దిశగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గంలో కూడా మండలాలు గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత ద్వారానే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నదన్న ఆయన సామాజిక వర్గాలు కులాలకు అతీతంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయిందని, 6 గ్యారంటీలతో పాటు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తుందని విమర్శించారు. రెండున్నర ఏళ్ల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పేరుకే తప్ప ఆచరణలో ముందడుగు వేయలేదని అన్నారు. యువతకు రైతాంగానికి మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తమ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఉద్యమ కార్యచరణ ప్రణాళికతో ప్రజల ముందుకు జనసైనికులు గా వెళ్తామని గడల శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కూటమి నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనసేన 5 శాసనసభ స్థానాలు ఒక ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు వ్యూహాత్మకమైన అడుగులు వేస్తున్నామని ఆ దిశలో సత్తా మ సత్తా చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి యువకులు ముందుండాలి

తిరుమలయపాలెం ప్రభాత వార్త జూలై 26,



మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఆదివారం,సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో యువజన సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత, సీపీఎం, డీవైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. దేశ రాజకీయాలు, ప్రజా ఉద్యమాలు, సామాజిక సేవల పట్ల యువతదే బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారంలో యువత పోషించాల్సిన పాత్రపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శీను మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత రాజకీయాలకు దూరంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని పిలుపునిచ్చారు. నేటి యువత విద్య, ఉపాధి, వైద్యం, వ్యవసాయం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచుకుని ప్రజల పక్షాన పోరాడే నాయకత్వాన్ని అందించాలని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే వారే నిజమైన రాజకీయ నాయకులని, రాజకీయాల్లోకి వచ్చే నాయకులు అధికారం కోసం కాకుండా ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి రావాలని యువతకు సూచించారు. మండల ప్రజల సమస్యల పరిష్కారంలో సీపీఎం పార్టీ ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు కోసం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖను సాధించడంలో, ప్రజల అవసరాల కోసం పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంలో సీపీఎం పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన ప్రతి అంశంపై ఉద్యమాలు నిర్వహించి, అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అనేక సమస్యలకు పరిష్కారం సాధించామని తెలిపారు. ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే పార్టీగా సీపీఎం తన బాధ్యతను నిరంతరం నిర్వర్తిస్తోందన్నారు. పిండిప్రోలు గ్రామం చారిత్రాత్మకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పోరాటగడ్డగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. రైతులు, కూలీలు, పేదల హక్కుల కోసం జరిగిన ఉద్యమాలకు ఈ ప్రాంతం స్ఫూర్తిగా నిలిచిందని, అదే పోరాట స్ఫూర్తిని నేటి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. నేటి తరం యువత కూడా అన్యాయాలను ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ యువతను చైతన్యవంతం చేయడంలో డీవైఎఫ్ఐ దేశవ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. విద్య, ఉపాధి, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూనే సమాజ సేవలోనూ డీవైఎఫ్ఐ ముందుంటోందన్నారు. రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, మొక్కల నాటడం, పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలు, యువతకు అవగాహన సదస్సులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి డీవైఎఫ్ఐ కృషి చేస్తోందని వివరించారు. దేశాభివృద్ధికి యువత కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారం కోసం ఉద్యమించే యువతే రేపటి నాయకత్వాన్ని అందించగలదని అన్నారు. శాస్త్రీయ దృక్పథం, లౌకిక విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం కోసం యువత ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమ్మేళనంలో పలువురు యువకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, ప్రభుత్వ విద్య, వైద్య సేవల బలోపేతం కోసం యువత ముందుండాలని అభిప్రాయపడ్డారు. సమాజాభివృద్ధిలో యువత కీలక శక్తిగా ఎదిగి ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు పద్మనాభుల సుధాకర్ రావు దాసరి మహేందర్ దిండు మంగపతి సర్పంచ్ కామల్ల సువార్త జాల ఉమేష్ దొండేటి నిర్మల్ రావు రాజేష్ రాథోడ్ వల్ల వెంకటేశ్వర్లు పిట్టల పాపారావు పప్పుల ఉపేందర్ నేరుసుల వెంకటేష్ గుండమల ఉపేందర్ కొమ్ము నాగేశ్వరరావు గుడివాడ నవీన్ ఆర్ సుందరయ్య గంట రాము బైల్ రవి కామల్ల చందన్ వంశీ వికాస్ పాల్గొన్నారు,

# అసిస్టెంట్ ప్రొ.డా.రవీందర్‌కు ఘన నివాళులర్పించిన రిజిస్ట్రార్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 ప్రభాతవార్త :

శనివారం మరణించిన కామర్స్ విభాగం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్‌కు నివాళులర్పించేందుకు గాను ఆదివారం ఆయన స్వగ్రామమైన చిన్నకోడెపాక గ్రామానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, ప్రొఫెసర్ బి.వెంకట్రామ్ రెడ్డి, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఒ.ఎస్.డీ), అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు (రిసెర్చ్ స్కాలర్స్), విద్యార్థులు కలిసివెళ్లి, ఆయన భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.




# ఉప సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులుగా పల్లా



బోనకల్, ప్రభాతవార్త :

మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా పల్లా కొండలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం బోనకల్ లో జరిగిన సభలో చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండలరావు అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా అమిరేసి సీతయ్య (ముష్టికుంట్ల), వర్కింగ్ ప్రెసిడెంట్ గా కరివేద కనకరావు (నారాయణపురం), ఉపాధ్యక్షులుగా గంగధరి భూపతిరావు(జానకీపురం), ప్రచార కమిటీ కన్వీనర్ గా పెద్దప్రోలు రామారావు (పెద్దబీరవల్లి) ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు హాజరయ్యారు. ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని, శిలాఫలకాలపై ఉప సర్పంచ్ ల పేర్లు పెట్టాలని, మండల జనరల్ బాడీ లకు ఉప సర్పంచ్ లను ఆహ్వానించాలని, విడిసి లతో పాటు అన్ని తీర్మానాలపై ఉప సర్పంచ్ ల సంతకాలు ఉండాలని ఈమేరకు అన్ని మండలాల ఎంపిడీఓ, డిపిఒలకు వినతి పత్రాలు ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ బంధు యేకయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బానోత్ చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , శ్రీధర్ సుధాకర్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి సాంబశివరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ఆషాఢ మాస సారె,బోనాలు

మధిర జూలై 26 ప్రభాతవార్త





ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోనిలాల్ బహదూర్ రోడ్డు నందు గల గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రజలు అంగరంగ వైభవంగా బోనాల వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తులు అమ్మవారికి జల బిందెలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు రవిశాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక మంగళ హారతులతో పూజలు నిర్వహించి ఆషాఢ మాస సారె, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చలమల శ్రీనివాసరావు, ఘుక్య శ్రీరాములు, సాయం దేవయ్య, వరుసుబోయిన సాంబయ్య, అంజి, కళ్యాణపు మణికంఠ, నాగరాజు, పిల్లలమర్రి ప్రసాద్, నాగార్జున స్థానిక భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతి

పాల్వంచ , జూలై 26,ప్రభాత వార్త:



దూదియ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆవాస గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ రోజు కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులకు వి న తి ప త్రం అందజేశారు. వినతిపత్రంలో ఆవాస గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడంతో పాటు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను వెంటనే మార్చాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను వినమ్రంగా అభ్యర్థించారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో అట్టహాసంగా 18వ ఈశా గ్రామోత్సవం

## గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి నింపిన వాలీబాల్ పోటీలు



**లక్ష్మీదేవిపల్లి, జూలై 26 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ గ్రౌండ్‌లో జరిగిన 18వ ఈశా గ్రామోత్సవం క్రీడా వేడుకలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురుషుల వాలీబాల్ పోటీల్లో 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ పోటీలు ఆకట్టుకున్నాయి.



ములకపాడు సర్పంచ్ తులసమ్మ, దుమ్ముగూడెం సీఐ టి. వెంకటప్పయ్య ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ... యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, క్రీడల ద్వారా క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. పురుషుల వాలీబాల్ విభాగంలో ఆసుపాక జట్టు విజేతగా నిలవగా, కొయ్యూరు ద్వితీయ స్థానం, కేఎన్‌పురం తృతీయ స్థానం, కాశీనగరం జట్టు నాలుగో స్థానాన్ని దక్కించుకుంది. విజేతలకు సీఐ టి. వెంకటప్పయ్య బహుమతులు అందజేశారు. ఈశా గ్రామోత్సవం విజయవంతానికి జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విశేష సహకారం అందించాయి. జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పిఓ బి. రాహుల్, ఎస్పీ బి. రోహిత్ రాజు, సీఐ టి. వెంకటప్పయ్యతో పాటు పీడీలు, పీఈటీలు అందించిన సహకారానికి ఈశా గ్రామోత్సవం బృందం కృతజ్ఞతలు తెలిపింది. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం గ్రామీణ భారతదేశంలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించే లక్ష్యంతో కొనసాగుతోంది. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 15 జిల్లాల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 6న కోయం బత్తూరులోని ఆదియోగి ప్రాంగణంలో జరిగే గ్రాండ్ ఫినాలేలో విజేతలకు రూ.5 లక్షల చొప్పున నగదు బహుమతులతో పాటు, మొత్తం కోటి రూపాయలకు పైగా ప్రైజ్ మనీ అందజేయనున్నారు.

# కేసీఆర్ హయాంలోనే సింగరేణి కార్మికులకు ఉద్యోగాలు, హక్కులు లభించాయి

## టీబీజీకేఎస్‌లో చేరిన పీవీకే5 సూపర్ వేజర్స్

## వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో కండువా కప్పి ఆహ్వానం

**కొత్తగూడెం, జూలై 26 ప్రభాతవార్త:**





కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం ఏరియా పీవీకే5కు చెందిన సూపర్ వేజర్స్ (ఓవర్‌మెన్స్) తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)లో ఆదివారం ఘనంగా చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వద్దిరాజు రవిచంద్ర వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్‌లో చేరిన కార్మికులు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే తమకు ఓవర్‌మెన్స్‌గా ఉద్యోగ అవకాశాలు లభించాయని తెలిపారు. సింగరేణి కార్మికులకు కారుణ్య నియామకాలతో పాటు అనేక సంక్షేమ హక్కులు, ఉద్యోగ భద్రత కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో టీబీజీకేఎస్ కీలక పాత్ర పోషిస్తోందని, అందుకే సంఘంలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ నవీన్, ఎస్కే అలీమ్, సబ్బని వినీత్, వసీమ్, అజీజ్ టీబీజీకేఎస్‌లో చేరారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, ఈశ్వర్, వెంకటేష్, సూరజ్, అశోక్, రాములు, అన్వర్, వల్లల రాయలింగు, కోటేశ్వరరావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ వేడుకలు.

**పాల్వంచ, జూలై 26,ప్రభాత వార్త :** పాల్వంచ మండలంలోని కొత్త సూరారం గ్రామ పంచాయతీలో బోనాల పండుగ ను గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు సాంప్రదాయ బద్ధంగా బోనాలు సమర్పించి అమ్మ వారిని దర్శించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, గ్రామపంచాయతీ పండుగ శోభను సంతరించుకుంది. గ్రామస్థులు ఐక్యంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ భూక్యా జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మాజీ ఎంపీటీసీ భూక్యా శంకర్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



# ఇది ప్రజాస్వామ్య విజయం

## విద్యార్థుల ఒత్తిడికి తలొగ్గిన కేంద్రం.

## రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి.

**కొత్తగూడెం టౌన్, జూలై 26 ప్రభాతవార్త:** నీట్ పరీక్ష పేపర్లు లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల ఐక్య పోరాటాల విజయమని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద సుమారు 50 రోజులపాటు విద్యార్థులు చేపట్టిన న్యాయ పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ను గద్దె దింపారని ఇది విద్యార్థులు ఐక్య పోరాటానికి నిదర్శనమని ఢిల్లీలోని జంతర్ మంతర్ తో పాటు దేశంలోని సుమారు 100 నగరాల్లో చేపట్టిన విద్యార్థుల న్యాయ పోరాటానికి కేంద్ర అహంకారపు వైఖరి భగ్నమైనదని. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థిల జీవితాలతో ఆడుకోకుండా నీట్ పేపర్ లీకేజ్ దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో డీఏవీ విద్యార్థిని జెసింతకు ప్రథమ స్థానం

**పాల్వంచ, జూలై 26,ప్రభాత వార్త :** పాల్వంచలోని డీఏవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని యండపల్లి జెసింత జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించింది. ఈ విజయంతో ఆమె రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైంది. జెసింత సాధించిన ఈ విజయంపై ఆమె తల్లిదండ్రులు విజయ్ పాల్ దినకర్, కృష్ణ చైతన్య హర్షం వ్యక్తం చేస్తూ కుమార్తెను అభినందించారు. ఈ సందర్భంగా డీఏవీ పాఠశాల ప్రిన్సిపాల్ నైస్ షాజీ జెసింతను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా జెసింతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలోనూ విజయాన్ని సొంతం చేసుకోవాలని కోరుకున్నారు.




# స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్

## ఐటిడిఏ భద్రాచలం జట్టు ఘన విజయం



**కొత్తగూడెం, జూలై 26 ప్రభాతవార్త:** క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా నిర్వహించిన స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్‌లో ఐటిడిఏ భద్రాచలం జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఆధ్వర్యంలోని జట్టు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (శీదిదిలి) కొత్తగూడెం జట్టును ఐదు వికెట్ల తేడాతో ఓడించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు సింగరేణి కొత్తగూడెం బీజీఎం పాలడుగు శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్లు కె. శ్రవణ్, పెయ్యాల శ్రీకాంత్, దుర్గాప్రసాద్లు ప్రాజెక్టు అధికారి శ్రీ రాహుల్, ఐఏఎస్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన శీదిదిలి కొత్తగూడెం జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 133 పరుగులు చేసింది. బీజీఎం పాలడుగు శ్రీనివాస్ 40 పరుగులతో జట్టులో అత్యధిక స్కోరు సాధించగా, ఐటిడిఏ బౌలర్లలో రాహుల్, ఐఏఎస్ రెండు వికెట్లు, సురేష్ నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేశారు. 134 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఐటిడిఏ భద్రాచలం జట్టు ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. జట్టు విజయానికి ప్రాజెక్టు అధికారి శ్రీ రాహుల్, ఐఏఎస్ 42 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి ప్రధాన పాత్ర పోషించారు. శీదిదిలి జట్టు తరఫున దుర్గాప్రసాద్ మూడు వికెట్లు తీశారు. మ్యాచ్ అనంతరం ఇరు జట్ల క్రీడాకారులు పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ క్రీడా స్ఫూర్తిని చాటారు. ఇటువంటి స్నేహపూర్వక క్రీడా పోటీలు ప్రభుత్వ సంస్థల మధ్య స్నేహబంధం, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.



## ఒక్క గ్రామంలోనైనా పూర్తిగా రైతు రుణమాఫీ జరిగినట్టు నిరూపించాలి

**మాజీ మంత్రి పువ్వాడ**
**మోసపోతే గోస పడతామన్న కేసీఆర్ మాటలు నిజం అవుతున్నాయి**
**ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు**
**కాంగ్రెస్ ప్రభుత్వానికి అదే జరుగబోతోంది**
**ఈర్లపూడి గ్రామంలో మాజీ మంత్రి పువ్వాడ**



**రఘునాథపాలెం ప్రభాతవార్త జూన్ 26:**

మండల కేంద్రంలోని ఈర్లపూడి గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. రఘునాథపాలెం మండలంలోని ఏ ఒక్క గ్రామంలోనైనా రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ జరిగిందని నిరూపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును డిమాండ్ చేశారు. గతంలో కూడా రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగారని, కానీ రైతులకు ఇచ్చిన హామీల అమలుపై మాత్రం స్పష్టత ఇవ్వలేదని ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేద్దు అని పువ్వాడ విమర్శించారు. పాలించే నాయకుడి మనసు మంచిగా ఉంటే ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తారని, దానికి నాటి కేసీఆర్ పరిపాలన ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతుబంధు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువుల సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు సమీపించినప్పుడు మాత్రమే రైతుబంధు నిధులను అరకొరగా జమ చేస్తోందని కేసీఆర్ పాలనలో రైతులకు సులభంగా అందుబాటులో ఉన్న యూరియాను ఇప్పుడు యాప్‌ల పేరుతో అందకుండా చేసి, గతంలో మాదిరిగా ఎరువుల కోసం రైతులు చెప్పులు అరిగేలా క్యూల్లో నిలబడే పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ విద్యుత్ కోతలు పెరిగాయని, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం, మోటార్లు కాలిపోవడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలకు బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ పూర్తిగా నీరుగారిపోయిందని, రైతులు మరోసారి మోసపోయారని విమర్శించారు. "మోసపోతే గోస పడతాం" అని కేసీఆర్ గతంలో చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇప్పుడు అదే పరిస్థితిని అనుభవిస్తున్నారని అన్నారు. గత రెండు నెలలుగా వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ఉపశమన చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.




## మానవత్వానికి మహోన్నత పురస్కారం

**అన్నం శ్రీనివాసరావుకు నేషనల్ సేవా ధార్మిక్ అవార్డు!**
**లతా రాజా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మంలో వైభవంగా పురస్కార ప్రదానోత్సవం**



**ఖమ్మం అర్బన్, జూలై 26 (ప్రభాత వార్త )**

"సేవే మార్గం... మానవత్వమే పరమార్థం" అని నిరూపిస్తూ, స్వార్థం లేని సమాజంకోసం తమ జీవితాలను ధారపోస్తున్న నిశ్శబ్ద సేవకులకు సముచిత గౌరవం లభించింది. లతా రాజా ఫౌండేషన్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో "నేషనల్ సేవా ధార్మిక్ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా, హృదయాలను హత్తుకునేలా జరిగింది. మానవతా విలువలను చాటిచెప్పేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, సమాజ సేవకుల త్యాగాలను డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శించి సభకు హాజరైన ప్రతి ఒక్కరిలో సేవాభావనను రగిలించారు. అక్కరలో ఉన్నవారికి అండగా నిలిచే చేతులకు అభినందనల నీరాజనం దేశవ్యాప్తంగా అపారమైన సేవలు అందిస్తున్న నలుగురు మహనీయులను గుర్తించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల నుండి ఒక్కొక్కరిని ఈ ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు రూ. 1,00,000 (లక్ష రూపాయల) పారితోషికంతో ఘనంగా సత్కరించారు. కర్ణాటకకు చెందిన ప్రముఖ సేవకుడు ఆటో రాజాతో పాటు పలువురిని ఈ సందర్భంగా గౌరవించారు. ...

**తెలంగాణ రాష్ట్రం గర్వించదగ్గ దిశగా..**

అన్నం శ్రీనివాసరావు అనాథలకు, నిరాశ్రయులకు కొండంత అండగా నిలుస్తున్న అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుకి ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సమరం, డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ లు శ్రీనివాసరావును పూలదండలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సమరం, డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ లు మాట్లాడుతూ... "ఎవరూ చేయలేని, సాహసించలేని అత్యంత పవిత్రమైన సేవలను అన్నం శ్రీనివాసరావు చేస్తున్నారన్నారు. నిరుపేదల, అనాథల కన్నీళ్లు తుడిచే ఇటువంటి సేవకులు సమాజానికి దిశానిర్దేశకులు అన్నారు." సేవకు గుర్తింపునివ్వడం అంటే సమాజంలో మంచిని మరింత పెంచడమేనని ఈ సభ నిరూపించింది. సమాజ శ్రేయస్సు కోసం తపించే ప్రతి హృదయానికి ఈ వేడుక ఒక స్ఫూర్తినింపిన అపురూప ఘట్టంగా నిలిచిపోతుంది.

**...స్ఫూర్తినింపిన సేవాయజ్ఞం...**

లతా రాజా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ కేకే రాజా నేతృత్వంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి దేశస్థాయి ప్రముఖులతో పాటు ఖమ్మం నగరం నుండి దాదాపు 1,500 మందికి పైగా ప్రజలు హాజరై సేవకుల శ్రమను, త్యాగాన్ని అభినందించారు. వచ్చిన అతిథులందరికీ ఫౌండేషన్ నిర్వాహకులు భోజన సౌకర్యాలు కల్పించి తమ ఉదారతను చాటుకున్నారు.

# తల్లిదండ్రులే తొలి గురువులు

**తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి**
**త్రివేణి స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి**
**త్రివేణి లో పేరెంట్స్ డే వేడుకలు**



**ఖమ్మం విద్యా విభాగం జూలై 26, ప్రభాత వార్త: "**

మాతృదేవో భవ... పితృదేవో భవ" అనే భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతూ త్రివేణి టాలెంట్ స్కూల్స్‌లో పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. తల్లిదండ్రులే ప్రతి బిడ్డకు తొలి గురువులని, వారి ప్రేమ, త్యాగం, మార్గదర్శకత్వమే పిల్లల విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పట్ల ప్రతిబిడ్డ కృతజ్ఞత కలిగి ఉండాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. కుటుంబ విలువలు, సంస్కృతి, క్రమశిక్షణ, నైతికతలను పిల్లల్లో పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర అమూల్యమని అన్నారు. పాఠశాల-తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు కవితలు, పాటలతో అలరించగా, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సంప్రదాయబద్ధంగా పాదపూజ నిర్వహించిన అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షతలు వేసి ఆశీర్వదించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు కిడ్స్ ఇంచార్జ స్వప్న విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందన పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి జ్ఞాపకార్థంగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ సందీప్, ఉపాధ్యాయినీఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా శెట్టి ఎన్నిక

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జులై 26.**



ఖమ్మం జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా కామేపల్లి మండలం, తాళ్లగూడెం గ్రామానికి చెందిన శెట్టి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ గా అబ్బూరి ఉమామహేశ్వరరావు, షేక్ చాంద్ సాహెబ్, వైస్ ప్రెసిడెంట్ గా ఇనపనూరి సుహాసిని, కొత్తపల్లి నాగార్జున, సోషల్ మీడియా కన్వీనర్ గా గుడిబోయిన అరవింద్ తో పాటు మరికొంతమంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కొత్త కమిటీకి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఉప సర్పంచూలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించటం తనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. అండగా ఉన్న ఉప సర్పంచ్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. ఉప సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి ఎదురవుతున్న పరిపాలన, ఆర్థిక సమస్యలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ ల అందరినీ ఒకే వేదిక పైకి తీసుకువచ్చి వారి హక్కుల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థలను మరింత బలోపితం చేసి ఉప సర్పంచులకు తగిన అధికారాలు, గౌరవం కల్పించాలని ఆయన కోరారు. జిల్లాలోని ప్రతి మండలాలలో ఉప సర్పంచుల తో సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం సహకరించిన జిల్లా ఉప సర్పంచ్ ల అందరికీ, ఫోరం నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉప సర్పంచ్ ల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

## జాతీయ రహదారిపై కారు దగ్ధం.....

**కోదాడ, జులై 26, ప్రభాతవార్త :**

కోదాడ బైపాస్‌పై ఆదివారం ఉదయం ఒక కారు దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమయస్ఫూర్తితో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. విజయవాడ నుండి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రయాణిస్తున్న కారు ముందు టైరు ఊడిపోవడంతో ఒక్కసారిగా అదుపుతప్పింది. వేగంగా దూసుకెళ్లిన కారు డివైడర్‌ను బలంగా ఢీకొట్టి పలుమార్లు పల్టీలు కొడుతూ రోడ్డుకు ఆనుకుని ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదం గమనించిన స్థానికులు ఐదుగురిని ప్రాణాలకు తెగించి బయటకు తీసుకొచ్చారు. వారు బయటకు వచ్చిన కొద్ది క్షణాల్లోనే కారులోని సీఎన్‌జీ గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి కారు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.

## ప్రజా చైతన్యమే కళాకారుల లక్ష్యం కావాలి



**పాల్వంచ, జులై 26 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజానాట్యమండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 23న ప్రారంభమైన కళాకారుల ఉప్పులు-పాటల శిక్షణ శిబిరం ఆదివారం నాలుగో రోజుతో ముగిసింది. జిల్లా కార్యదర్శి నిమ్మల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభలో రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల కొండలరావు మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు, జానపద కళారూపాలు, బుర్రకథలు, నాటకాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తు చేశారు. కళ ప్రజల కోసం అనే ఆశయంతో ప్రజా సమస్యలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రజానాట్యమండలి లక్ష్యమని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ప్రజానాట్యమండలి కళాకారుల పాత్ర విశేషమని పేర్కొంటూ, నేటి కళాకారులు కూడా ప్రజా చైతన్యాన్ని పెంపొందించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాలుగు రోజుల శిక్షణ శిబిరంలో శిక్షకులు కాటూరి రాధా, కనకం కొండమ్మ, అల్లి వెంకటేశ్వర్లు, కళతో కృష్ణ, దర్శ వెంకటలక్ష్మి, హెంచె వెంకన్న, పగిడిపల్లి సంగీవరావు, ఇరుమళ్ల రామారావు, కోట సుందరం, తాటి నాగరాజు, బిక్కులాల్ తదితరులు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కళాకారులు, శిక్షకులు, ప్రజానాట్యమండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం లో పుట్టిన రోజు వేడుకలు.



**అశ్వాపురం,ప్రభాతవార్త జులై 26:**

మొండికుంట గ్రామానికి చెందిన పులసాని సత్యనారాయణ రెడ్డి, మాధవి దంపతుల కుమార్తె బిందు పుట్టిన రోజు సందర్భంగా సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్ధుల ఆశ్రమంలో ఆదివారం వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. కుటుంబసభ్యులు దైదా రాజిరెడ్డి, సాయి, స్నేహితులు, మానవీయ వృద్ధుల ఆశ్రమం ప్రధాన కార్యదర్శి కమటం వెంకటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలి

**బోయిన్ పల్లి, (ప్రభాత వార్త)**

మర్ల పేట గ్రామంలో మాజీ బోయిన్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఎత్తిపోసి రైతులను ఆదుకునే విధంగా నీరును తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలినో ప్రభావంతో రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారిందని రైతులకు నీరు అందితేనే వ్యవసాయం పూర్తిస్థాయిలో బాగుపడుతుందని దీనిని గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




## గిరిజన హాస్టళ్లలో నాణ్యమైన వసతులు కల్పించాలి : ఎమ్మెల్యే పాయం





**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారితో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారికి వైభవంగా సారె సమర్ప



**మణుగూరు, ప్రభాత వార్త, జులై 26:**

మండలంలోని గుట్టమల్లారం వాసవీ అమ్మవారికి ఆదివారం భక్తులు అత్యంత పవిత్రమైన సారెను సమర్పించారు. పంచముఖ వేద గాయత్రి మాత సహిత ఉమా రామలింగేశ్వర, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆషాఢమాసం బోనాలు సమర్పించి, 45 రకాల పిండి వంటలతో అమ్మవారికి సారె అందజేశారు. ఆదివారం మంగళవాయిద్యాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీ నగర్ కుటుంబ సభ్యులు, వాసవీ క్లబ్ ప్రతినిధులు విశేషంగా పాల్గొన్నారు.

## మాజీ ఐఏఎస్ అధికారి విద్యాసాగర్‌ను కలిసిన లక్ష్మణరావు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 26:**



శ్రీ కోమాకుల సీతారాములు రచించిన హాస్టల్ కథలు పుస్తకావిష్కరణ, సినీ సంగీత దర్శకులు భీమ్స్ సిసిరోలియో సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సంయుక్త ఆంధ్రప్రదేశ్ విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డాక్టర్ ఎ. విద్యాసాగర్ ఐఏఎస్ గారిని మణుగూరు ఏ ఈ వో డాక్టర్ కొమరం లక్ష్మణరావు ఖమ్మంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ... 198788 ప్రాంతంలో విద్యాసాగర్ గారు పాల్వంచ ఐ టీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి (పీవో )గా ఉన్నప్పుడు వారి కింద పనిచేసిన పాత జ్ఞాపకాలను ఆనందంగా గుర్తుచేసుకుని, వారికి హృదయపూర్వక ప్రణామాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ టీ డీ ఏ విశ్రాంత అధికారులు గురవయ్య, భూషయ్య, వర్మ, శ్రీనివాసరావు, తుడుందెబ్బ మణుగూరు నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ నుండి అన్ని పుణ్యక్షేత్రాలకు బస్సులు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**చందుర్తి / ప్రభాతవార్త**

వేములవాడ పుణ్యక్షేత్రం నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులు ప్రారంభించినట్లు. మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ఆర్టీసీ బస్ డిపో నుంచి ఎన్గల్ , బండపల్లి మరిమడ్ల మీదుగా నిజామాబాద్ జిల్లా సిరికొండ వరకు నూతన బస్ సర్వీసును రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ కొత్త బస్సుతో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల మధ్య రవాణా అనుసంధానం మరింత బలోపేతం కానుందన్నారు.తిరుగు ప్రయాణంలో ఈ బస్సు కరీంనగర్‌కు వెళ్లేలా షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేములవాడ నుంచి వివిధ ప్రాంతాలకు దశలవారీగా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. సుమారు 20 సంవత్సరాల తర్వాత ఈ మార్గంలో మళ్లీ బస్సు సర్వీసు ప్రారంభం కావడం సంతోషకరమైన విషయమని, ఇది స్థానిక ప్రజల చిరకాల కోరిక నెరవేరినట్లు పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వ హయాంలో వేములవాడ ఆర్టీసీకి 20 కొత్త బస్సులు అందించామని, వాటి ద్వారా గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలను విస్తరిస్తున్నామని వివరించారు. ఇటీవలే చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి, అలాగే పలు దేవాలయాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు.వేములవాడను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం తాజాగా రూ.99.40 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. ఇప్పటికే గత బడ్జెట్లో రూ.150 కోట్లు విడుదల కాగా, తాజా నిధులతో కలిపి



మొత్తం రూ.249.40 కోట్లు ఆలయ అభివృద్ధి, విస్తరణ కోసం కేటాయించినట్లు తెలిపారు.గతంలో కేసీఆర్ ఆలయ అభివృద్ధికి భారీ నిధులు ఇస్తామని హామీలు ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. ప్రస్తుతం మాత్రం ప్రజా ప్రభుత్వం మాటలకు కాదు, చేతలకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. రూ.150 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఇప్పటికే సుమారు 45 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.తాజాగా రూ.99.40 కోట్ల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరో వెయ్యి సంవత్సరాలు నిలిచేలా రాజన్న ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించే దిశగా ఇప్పటికే ముంబయి నుంచి వేములవాడ రాజన్న సన్నిధికి నేరుగా బస్సు సర్వీసు ప్రారంభించామని, అది విజయవంతంగా కొనసాగుతోందన్నారు. అదేవిధంగా వేములవాడ నుంచి యాదాద్రి, తిరుపతి, శ్రీశైలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు కూడా బస్సు సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన చోట్ల కొత్త మార్గాలను ప్రారంభిస్తూ, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని



వద్దాడు, మన్నెగూడెం వంటి గ్రామాలకు కూడా కొత్త బస్సు సర్వీసులు ప్రారంభించినట్లు తెలిపారు.ఎన్గల్ గ్రామంలో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే గ్రామంలో హై లెవల్ బ్రిడ్జి, మామిడిపల్లి గ్రామం వరకు అక్కడి దేవాలయానికి రహదారి సౌకర్యం కూడా త్వరలో కల్పిస్తామని హామీ ఇచ్చారు.విద్యా రంగంలో భాగంగా రూ.200 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను చందుర్తి మండలానికి తీసుకురావడం ప్రభుత్వం సాధించిన మరో కీలక విజయమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి అండగా నిలవాలని విప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసిపర్తి శోభారాణి. రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆత్మకమిటి చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి. మాజీ జెడ్పిటిసిలు నాగం కుమార్. పొద్దుపొడువు లింగారెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టె ప్రభాకర్. సర్పంచులు కటకం మల్లేశం. బొజ్జ మల్లేశం. మోకేనపల్లి దేవరాజు. పులి సత్యం. దూది మనిషా శ్రీనివాసరెడ్డి. గండి నారాయణ నాయకులు గసి కంటి ప్రభాకర్.లాండే తిరుపతి. పసుల ప్రణయ్. చింతపంటి రామస్వామి . ఇసాక్.సంటి దాసు, వట్టిమల రవి, సంతపురి బాలు. ధర్మపురి శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బంది మురళి. శ్రీనివాస్. రవి. శ్రీనివాస్ యాదవ్ వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి






## 27న జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నా

**ఇల్లందు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త:** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి, మిల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 అమలు చేసేలా జీవో జారీ చేసి, సమగ్ర చట్టం ద్వారా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల జూలై 27న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. 30 ఏళ్ల సర్వీస్ తర్వాత బొల్లి రవికి ఘన సన్మానం జరిగింది. ఆదివారం ఇల్లెందు పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో బి. సీతారాములు అధ్యక్షతన జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో మార్కెట్ హమాలీగా గత 30 సంవత్సరాలుగా పనిచేసిన బొల్లి రవి రిటైర్మెంట్ ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మికులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, సివిల్ సప్లైస్ మిల్లుల్లో పనిచేస్తున్న గుమస్తా, ఆపరేటర్/మేస్త్రీ, దినసరి కూలీలు, బట్టీలపై పనిచేసే మహిళా కూలీలు, వాచ్‌మెన్లకు చట్టబద్ధమైన హక్కులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తనశుద్ధి, స్పిన్నింగ్, జిన్నింగ్, డిస్టిలరీస్, బ్రేవరీస్, మార్కెట్లు తదితర మిల్లులు, సంస్థలు, షాపుల్లో పనిచేసే కార్మికులకు అన్ని చట్టాలు వర్తిస్తాయని ప్రభుత్వమే చెబుతోందన్నారు. ఫ్యాక్టరీస్ యాక్ట్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ప్రమాద నష్టపరిహార చట్టం, బోనస్ వంటి చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కానీ యజమానులు వీటిలో ఏ ఒక్కటీ అమలు చేయడం లేదని, అమలు చేయాల్సిన ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులు సంఘటితంగా సంఘాలు ఏర్పాటు చేసుకున్న చోట మాత్రమే కొన్ని చట్టాలు అమలు చేయించుకోగలుగుతున్నామని, చైతన్యం లేని చోట యజమానుల ఇష్టారాజ్యం కొనసాగుతోందన్నారునిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతుండగా, చాలీచాలని వేతనాలతో మిల్లు, హమాలి కార్మికుల కుటుంబాలు దుర్భర జీవితం గడుపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం తమ డిమాండ్లను పరిశీలించి వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలి, మిల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జూలై 27 ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్, టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు రాంసింగ్, హమాలి యూనియన్ నాయకులు మోటం సంపత్, వార శ్యామ్, సి. హెచ్. ఉపేందర్, రాజశేఖర్, చంద్రమోళి, నాగేష్, రామచంద్రు పాల్గొన్నారు.

# టీజీఎండిసి కొత్త రాజ్యాంగం ఇదేనా...!

ఇసుక లారీ ఆగింది సాయంత్రం
6 గంటలకి
డి డి తీసిన సమయం
రాత్రి 8: 48 గంటలకు
బట్టీల గుంపు రీచ్ లో
టి జి ఎం డి సి మాయాజాలం
రైతులు అడ్డుకున్నా ఆగని
అక్రమ రవాణా
ఆ రీచ్ లో అంతా అక్రమమే

**అశ్వాపురం, ప్రభాతవార్త, జులై 26**


FORM - E - TRANSIT PASS
BHADRADRI KOTHAGUDEM District

| | |
|---|---|
| Name of the Mineral | SAND |
| District Code | 9 |
| Agency Name | sneha farms pvt ltd |
| Date & Time of Despatch | 2026-07-26 20:48:23 303 |
| Order Id & Date | PCBLK130915 2026-04-25 11:34:53 547 |
| Transit Pass No | TRAN1037248675 |
| Order Quantity | 2100.00 MT |
| Order Amount(Rs.) | 877154.00(375.00 /- Per MT ) |
| Consigner Name | Battlagumpu(Aswapuram) De-Siltation (2025) |
| Stockyard Address | Battlagumpu Village, Aswapuram (M) Bhadradri Kothagudem Dist |
| Stockyard Person Contact No | L Rajkumar,Ph:9652801012 |
| Delivery Address | Adavimallayalaphmutalli KHAMMAM |
| Contact Number | 9701101234 |
| Loaded Quantity | 35.00 MT |
| Gross Vehicle Weight * | 47500.00 KG |
| Vehicle Regn. No | TG2813159 |
| Driver Name | SAI |
| Contact Number | 9701037160 |

Validity of Transit Pass

| Km | Hours | Km | Hours |
|---|---|---|---|
| 0-50 | 4 | 151-200 | 8 |
| 51-100 | 4 | 201-300 | 10 |
| 101-150 | 6 | 301-400 | 24 |

TGMDC
BHADRADRI KOTHAGUDEM
Signature

Note : Price includes all taxes and Seigniorage.
* Under Section 113(3) of Motor Vehicle Act -1988 and under Rule 399 (2) of Telangana Motor Vehicle Rules-1989 "Provided that no goods vehicle shall be deemed to have contravened the Laden weight restrictions, if the excess weight is not more than 5% of the permitted Laden weight"
** Please do not pay any bribe or tips to anyone in the stockyard.... if you pay it will lead to loss of their job and livelihood and your vehicle will not be allowed to take sand from TGMDC stockyards .... if any one demands money please inform TGMDC Toll free number 155242




అశ్వాపురం మండల పరిధిలోని బట్టీలగుంపు ఇసుక రీచ్ నిర్వహణ లో అడుగడుగునా అక్రమాలే కారుగుతున్నాయి. ఆదివారం చోటు చేసుకున్న ఘటన టి జి ఎం డి సి లో జీరో డి డి లతో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను బహిర్గతం చేస్తున్నాయి. బట్టీల గుంపు ఇసుక రీచ్ నుంచి సాయంత్రం 6 గంటల సమయంలో లోడు వేసుకుని బయలు దేరిన లారీలను అమ్మగారిపల్లి వద్ద రైతులు అడ్డుకున్నారు. 8 గంటలకు రైతులకు ఇసుక లారీల డ్రైవర్ల కు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ నేపధ్యం లో రవాణా డి డి లు చూపించాల్సిందిగా రైతులు పట్టుబట్టారు. లారీ డ్రైవర్లు చూపించిన డి డి లు చూసి రైతులు ఖంగు తిన్నారు. సాయంత్రం 6 గంటలకు ఆగిన లారీల వద్ద 26 జులై రాత్రి 8:48 గంటలకు తీసిన డిడి లు కనిపించడం విశేషం. రీచ్ నిర్వాహకుడు ఈ విషయం దాటేసి రైతులతో గొడవకు దిగినట్లు సమాచారం. బట్టీల గుంపు రీచ్ మూలంగా పంట పొలాలకు వెళ్లే దారులు, సీతారామ ప్రాజెక్ట్ వంతెనలు పూర్తి గా దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అడ్డుకున్న వారిని బెదిరించి ముందుకు వచ్చిన లారీ బురదలో దిగబడటం తో సుమారు 20 లారీలు అమ్మగారి పల్లి రోడ్లపై ఆగిపోయాయి

# తాళ్లగూడెం లో వైభవంగా ఆషాడ మాస బోనాల వేడుకలు బోనాలు

## బోనాల వేడుకలతో తాళ్లగూడెంలో కోలాహలం,

**కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**





కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో ఆదివారం బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆషాడ మాసం ను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తులు బోనాల వేడుకలను సాంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో కోలాహలంగా జరుపుకున్నారు. మహిళలు లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి, గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. తొలుత మహిళలు బోనాలు తలపై ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామికి బోనాలు సమర్పించారు. బోనాల వేడుకల తో గ్రామంలో కోలాహలం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం, పండుగ వాతావరణం సంతరించుకుంది. కాగా వేడుకలు గత ఏడాది కంటే ఈ ఏడాది రెట్టింపు ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, కోరుకున్నారు.




## సాతానిగూడెం దళిత కాలనీలో సర్వే

**కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామం లోని దళిత కాలనీలో ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ కాలనీలో 150 దళిత కుటుంబాలు నివసిస్తున్నాయని, ఐదు కు టుంబాలకు పక్కా ఇల్లు లేవని తెలిపారు. సెంటు భూమి లేని కుటుంబాలు 100 వ్యవసాయ కూలీలపై ఆధారపడి తమ జీవనాన్ని సాగిస్తున్నారని తెలిపారు. స్మశాన వాటిక ఉన్న వారికి సరిపడలేదని దీంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ పనులపై ఆధారపడి జీవిస్తున్న వారికి కనీస వేతనం 300 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, చాలీ చాలని వేతనంతో కుటుంబాలు గడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి కనీస బస్సు సౌకర్యం కూడా లేదని, మైక్రోఫైనాన్స్ తీసుకొని చాలా కుటుంబాలు ఇబ్బందులు పాలు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ బాదావత్ శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, కార్మిక సంఘం మాజీ మండల నాయకులు రాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టి యు జెఏసి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బండి వెంకట్ గౌడ్

**కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుల సంయుక్త కార్యాచరణ కమిటీ ( టి యు జె ఎ సి ) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కామేపల్లి కి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బండి వెంకట్ గౌడ్ నియమితులయ్యారు. టి యు జెఎసి వ్యవస్థాపకులు, రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆదివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. బండి వెంకట్ కు బాధ్యతలు ఇవ్వడం పట్ల జేఏసీ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, కళాకారులు, ప్రజాసంఘాల ప్రతినిధులు వెంకట్ గౌడ్ ను అభినందించారు. బాధ్యతలను విజయవంతంగా నిర్వహిం చి తెలంగాణ ఉద్యమ లక్ష్యాల సాధనకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గాజుల యా దగిరి, అనుముల రవీందర్, భూక్యా వెంక న్న, మొతుకూరి మల్లేష్, కృష్ణయ్య, యాద య్య, పఠాన్ జలాని, నాగుల మీర, ప్రకృద్దీన్, ఆదేర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఊరేగింపు

**కామేపల్లి, జూలై 26 ప్రభాత వార్త :**



కామేపల్లి లో కప్పతల్లి ఊరేగింపును ఆదివారం గ్రామస్తులు [illegible] నిర్వహించారు. వానలు కురవాలని, పంటలు పండాలని గ్రామ పురవీధుల్లో మేళ్ల తాళాలు డప్పు వాయిద్యాలతో సాంప్రదాయ బద్ధంగా కప్ప తల్లి ఊరేగింపు నిర్వహించారు. వర్షాకాలం ఆరంభంపై రెండు నెలలు పూర్తికావస్తున్న ఇంతవరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పురాతన సాంప్రదాయమై న కప్పతల్లి ఊరేగింపు నిర్వహించారు. గ్రామదేవతలకు పూజించారు. మొక్కులు కూడా చెల్లించారు

## రఘుపతి రెడ్డి కుటుంబ సభ్యులు పరామర్శించిన మంత్రి తుమ్మల



తల్లాడ జులై 26 ప్రభాతవార్త

తల్లాడ లో ఇటీవల మృతి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు తల్లాడలోని ఆయన గృహానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు రఘుపతి రెడ్డి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆప్యాయంగా పలకరించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దగ్గుల శ్రీనివాసరెడ్డి మండల అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి దుండేటి వీరారెడ్డి మారెళ్ళ లక్ష్మణరావు గోవింద శ్రీనివాసరావు వేమిరెడ్డి కృష్ణారెడ్డి దిరిశాల నరసింహారావు కటికి కిరణ్ కుమార్ ఎర్రి నరసింహారావు తుమ్మలపల్లి రమేష్ దగ్గుల నారాయణరెడ్డి రేగళ్ల పుల్లారెడ్డి బిరెడ్డి ముత్తారెడ్డి సరికొండ అప్పలరాజు కొమ్మినేని ప్రభాకర్ రావు విద్యాసాగర్ పైడిపల్లి రవి మోదుగు తిరుమల్ రావు మర్స కట్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు

## ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

దమ్మపేట రూరల్ జులై 26 ప్రభాతవార్త :

తండ్రి మందలించాడని క్షణికావేశంలో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో దిబ్బగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం. మండల పరిధిలోని రాచూరుపల్లి పంచాయతీ దిబ్బగూడెం గ్రామానికి చెందిన చిలకా నాగరాజు కుమారుడు వెంకన్న బాబు (19) ఎటువంటి పనిచేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడని తండ్రి మందలించడంతో క్షణికావేశంలో ఉరివేసుకొని మృతి చెందాడని ఎస్సై రాజేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## 300 మందికి బిల్లుపాడు వైద్య పరీక్షలు



తల్లాడ జులై 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి ప్రేమలత రెండవ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు బిల్లుపాడు రామచంద్రపురం కొత్త వెంకటగిరి గ్రామానికి చెందిన పలువురు



పేదలు శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఖమ్మం చెందిన ఆసుపత్రి యాజమాన్యం బిల్లుపాడు లోని పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అలాగే రక్తదాన శిబిరంలో పాల్గొన్నవారు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానందులు కలిసి పండ్లు పంపిణీ చేసి వైద్యుల తో మాట్లాడారు ఈ సందర్భంగా కిషోర్ తన తల్లిదండ్రు లా మరొకరు ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జక్కంపూడి సోదరుడు చంద్రశేఖర్ చెల్లెళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




## బస్సు,కంటైనర్ ఢీ ఐదుగురికి గాయాలు

దమ్మపేట రూరల్ జులై 26 ప్రభాతవార్త :



ఆర్టీసీ బస్సు ను ఎదురుగా వస్తున్న కంటైనర్ ఢీకొట్టడంతో ఐదుగురికి గాయాలయ్యాయి.ఎస్ రాజేష్ కుమార్ తెలిపిన వివరాలు. సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న క్రమంలో అప్పారావుపేట స్టేజ వద్ద ఎదురుగా వస్తున్నటువంటి కంటైనర్ బస్సు ను ఢీకొట్టడం జరిగింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.బస్సు లో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయని, గాయపడిన వారిని అశ్వారావుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగిందన్నారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వ్యక్తి అదృశ్యం

దమ్మపేట రూరల్ జులై 26 ప్రభాతవార్త

:దమ్మపేట గ్రామం అర్బన్ కాలనీ కి చెందిన జొన్నకూటి వెంకటేశ్వరరావు తాపీ మేస్త్రి పని చేసుకుంటూ జీవిస్తున్నారు.ఈనెల 25వ తేదీ నుండి కనిపించకుండా వెళ్లిపోయాడని అతని భార్య ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## ఘనంగా ఆషాడ మాస బోనాలు



దమ్మపేట రూరల్ జులై 26 ప్రభాతవార్త

:తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఆషాడ మాసంలో గ్రామ దేవతలను పూజిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో ముష్టిబండ గ్రామంలో బోనాలు పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. బోనం సకల జీవులకు ఆధారం కాబట్టి ఆ తల్లికి కృతజ్ఞతగా అన్నం, బెల్లం, పాలు కలిపి వంటకాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. ఆషాడ మాసంలో వర్షాలు బాగా కురిచి, సకల జీవులు, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని గ్రామ దేవతలను ప్రసన్నం చేసుకునేందుకు మహిళా భక్తులు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ పెద్దలు, ప్రజలు,మహిళ భక్తులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందుకున్న తిరుపతిరావు



దమ్మపేట రూరల్ జులై 26 ప్రభాతవార్త :

దమ్మపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తినగల తిరుపతిరావు మానకొండూరు ఎమ్మెల్యే కొవ్వలి సత్యనారాయణ, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ చేతుల మీదుగా కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తనను ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుపాడు గ్రామానికి బాధతోనే వస్తున్న..

**జక్కంపూడి కృష్ణమూర్తి లేని లోటు కనపడుతూనే ఉంది..**

**అభివృద్ధి కార్యక్రమాల్లో కృష్ణమూర్తి కొడుకులు తండ్రితో పోటీపడాలి..**

**జక్కంపూడి బ్రతికున్నట్లయితే సీతారామ జలాలను చూసి ఆనందించేవాడు..**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల..**

తల్లాడ జులై 26 ప్రభాతవార్త

తన వెన్నంటి ఉండే సహచరుడు జక్కంపూడి కృష్ణమూర్తి లేని లోటు రెండు సంవత్సరాల నుండి కన పడుతూనే ఉందని బిల్లుపాడు



వస్తున్న బాధతోనే వస్తున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం బిల్లుపాడు గ్రామంలో దివంగత జక్కంపూడి కృష్ణమూర్తి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం



జక్కంపూడి తనయుడు కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల మాట్లాడారు. నా కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ నా ప్రత్యక్ష రాజకీయాల కంటే ముందే బిల్లుపాడు సర్పంచ్ గా గెలిచిన జక్కంపూడి కృష్ణమూర్తి మరణం పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కు భూసేకరణ జరిగే సమయంలో జక్కంపూడి అప్పుడే అనారోగ్యానికి గురయ్యాడని ఈనాడు బ్రతికున్నట్లయితే సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తున్న నీటి ప్రవాహాన్ని చూసి ఎంతో సంతోషించేవారని గుర్తు చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో జక్కంపూడిని మరిపించే విధంగా కుమారులు ప్రజలతో భాగస్వాములై జక్కంపూడి చేసిన పనులను మైమరిపించేలా చేసి ప్రజల ఆశీర్వాదం పొందాలని కోరారు. బిల్లుపాడు గ్రామంలో అనారోగ్యంతో ఎవరు చనిపోకూడదని ఉద్దేశంతో జక్కంపూడి కుమారులు రాము, కిషోర్ కుటుంబ సభ్యులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, అవసరం అయితే తాను కార్పొరేట్ వైద్యం కూడా చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించండి.. మంత్రి తుమ్మల ప్రకృతి రైతులపై పసిఫిక్ మహాసముద్రంలో అల్పపీడనం వల్ల ప్రభావం ఏర్పడిందని, రైతులు 90 రోజుల్లో వచ్చే పంటలపై దృష్టి సారించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తల్లాడ బిల్లుపాడు వెంగన్నపేట, అన్నారుగూడెం రైతులు నీరు విడుదల చేయాలని కోరడంతో పై విధంగా స్పందించారు. రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలోని రైతులు మూడు లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని గుర్తు చేస్తూ ఆ పంటను కాపాడుకోవడం కోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అయితే రైతులు వరిలో అంతర్ పంటగా పామాయిల్



చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వరరావు, గొడుగునూర్ లక్ష్మీరెడ్డి, దుండేటి వీరారెడ్డి, గోవిందు శ్రీనివాసరావు, సర్పంచ్ ఎన్నిక కృష్ణవేణి, దేవేల వెంకటేశ్వరరావు, తోట రామారావు, అనుమోలు బుద్ధిసాగర్, తూము వీరభద్రరావు, గణేషుల రవి, జక్కంపూడి చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి, కొమ్మినేని ప్రభాకర్ రావు, విద్యాసాగర్, మారెళ్ళ లక్ష్మణరావు, గుర్రం శ్రీనివాసరావు, సామినేని రామప్పారావు డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా వాణిజ్యంతో దేశీయ వ్యవసాయాన్ని దెబ్బ

కారేపల్లి జూలై 26 ప్రభాతవార్త

భారత్‌అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్.టీ.ఏ) తో దేశీయ వ్యవసాయాన్ని కొలుకోని దెబ్బ తగులుతుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్ అన్నారు. ఆదివారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కే.ఎం) ఆధ్వర్యంలో జూలై 28న న్యూఢిల్లీలోని కె.ఎస్. ఆడిటోరియం లో జరిగే అఖిల భారత సదస్సు బయలుదేరి వెళ్తు విలేకరులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతాంగం, కార్మికుల ఉనికికి ప్రమాదకరంగా మారాయన్నారు. దేశీయంగా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే అన్ని రకాల ఎఫ్.టీ.ఏ (స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం) లను రద్దు చేయాలని, ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సీ2+50!! సూత్రం ఆధారంగా అన్ని పంటలకూ కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు చట్టపరమైన హామీ కల్పించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సమగ్రమైన వ్యవసాయ విధానం అమలు చేయకపోవడంతో గ్రామీణ రుణభారం పెరిగి రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ 2020లో చారిత్రాత్మక రైతాంగ పోరాటానికి బీజం వేసినప్పటి నుండి, మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఎస్కెఎం నిరంతరం పోరాడుతోందన్నారు. డిసెంబర్ 9, 2021న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలేదన్నారు. గ్రామీణ రుణభారాన్ని, రైతుల ఆత్మహత్యలను నివారించడానికి సమగ్ర వ్యవసాయ రుణమాఫీ ప్రకటించాలని, రైతు వ్యతిరేక విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లు



2025, విత్తన బిల్లు 2025లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ అధికార పగ్గాలు చేపట్టిన దగ్గర నుంచి బలవంతపు భూసేకరణలు, కార్పొరేట్ భూ సమీకరణలు పెరిగాయన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) ప్రకారం గిరిజనులు, అటవీ నివాసుల భూ హక్కులను పరిరక్షి ంచాలన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చారిత్రాత్మక రైతు పోరాటం సందర్భంగా రైతులపై నమోదు చేసిన అన్ని కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, కార్మికులను బానిసలుగా మార్చే 4 కార్మిక కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ నెలకు రూ. 31వేలు కనీస వేతన చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, ఉపాధి హామీ (ఎంఎన్ఆర్ఈజీఏ) పథకాన్ని పునరుద్ధరించి, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజుల పని, రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కే.ఎం) ఆధ్వర్యంలో జూలై 28న న్యూఢిల్లీ లో అఖిల భారత సదస్సు జరుగుతుందన్నారు. ఈ ప్రతిష్టాత్మక సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న ఎస్కెఎం అనుబంధ సంఘాల నుంచి దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. రైతాంగం, కార్మికుల ఉనికిని కాపాడుకోవడానికి, వారి హక్కులను సాధించుకోవడానికి రాబోయే రోజుల్లో చేపట్టబోయే పోరాటాలకు ఈ అఖిల భారత సదస్సు ఒక దిశానిర్దేశం చేయనుందని తెలిపారు.




## విద్యా వ్యవస్థలో పారదర్శకత ఉండాలి

ప్రజాస్వామ్య విజయంసీనియర్ కాంగ్రెస్ నేత భద్రుక

కారేపల్లి జూలై 26 ప్రభాతవార్త

విద్యా వ్యవస్థ లో పారదర్శకత ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యామంత్రి రాజీనామా ప్రజాస్వామ్య విజయమని సీనియర్ కాంగ్రెస్ నేత పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ బద్రి నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ విద్యార్థులఆందోళనతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం నీట్ ప్రశ్న పత్రాలు లీకేజీ వ్యవహారంలో బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే ఏ ప్రభుత్వం మనుగడా సాగదు అనడానికి నిదర్శనం అన్నారు. యువత, విద్యార్థులపై దాడి చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి ప్రశ్నాపత్రాలు లీకేజ్ పై బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇది దేశ యువత, విద్యార్థుల విజయం అని ప్రశ్నాపత్రాలు లీకేజ్ వ్యవహారంలో నిందితులను కఠినంగా శిక్షి ంచా లన్నారు .విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం నిలబడలేదని తెలిపారు



## కామేపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా ఇట్ట శ్రీనివాస్ ఎన్నిక

**అభినందించిన సర్పంచ్ లు, రాజకీయ పక్షాల నాయకులు, మండల వాసులు**

**సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నూతన అధ్యక్షులు ఇట్ట శ్రీనివాస్**

కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:

కామేపల్లి మండల సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గా కొత్తలింగాల పంచాయతీ సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు. ఆదివారం కొత్తలింగాలలో నిర్వహించిన సమావేశంలో మండల పరిధిలోని సర్పం చ్ లు నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఉపాధ్యక్షులుగా గరిడేపల్లి సర్పంచ్ ధరావత్ కంసేలి,గౌరవ అధ్యక్షులుగా ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి ఎన్నికయ్యా రు.మండల అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీనివాస్ ను సర్పంచ్ లతో పాటు మండల వాసులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభినంది ంచారు.కాగా సం ఘ అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి, పంచాయతీల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని సర్పంచ్ ల అధ్యక్షులుగా ఎ న్నికైన ఇట్ట శ్రీనివాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.మండల అధ్యక్షులు గా తనను ఎన్నుకున్నందుకు శ్రీనివాస్ ఈ సందర్భంగా సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు అజ్మీర బుల్లి, లకావత్ సునీత, మాలోత్ సౌజన్య, గుగులోత్ భూమిక,బి.దీను, ఈ.హనుమం తరావు,అరేమ్ అచ్చమ్మ,కిన్నెర,సుజాత, పడిగ నాగమణి,బి.సాజి, బానోత్ కమల, మాలోత్ కిషన్, బి.రెడ్యా తదితరులు పాల్గొన్నారు.



## వనమా విశ్వేశ్వరరావును పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

వైరా టౌన్ జూలై 26 (ప్రభాతవార్త)

ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందిన అనంతరం స్వగృహానికి చేరుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వరరావును మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం వైరాలోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వనమా విశ్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పువ్వాడ అజయ్ కుమార్, వైద్యులు సూచించిన విధంగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ప్రజా, పార్టీ కార్యక్రమాల్లో మునుపటిలాగే చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షి ంచారు.వనమా విశ్వేశ్వరరావు కూడా తన ఆరోగ్య పరిస్థితిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు వివరించి, తనను పరామర్శించేందుకు స్వయంగా నివాసానికి రావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ జె సి కృష్ణా, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, బాణాల వెంకటేశ్వరరావు, లకావత్ గిరిబాబు,12వ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత, పదో వార్డ్ కౌన్సిలర్ దొంతే బోయిన వెంకటేశ్వర్లు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, పేరుమల కృష్ణమూర్తి, మద్దేల రవి, ఏదునురి శ్రీను, మిట్టపల్లి సత్యంబాబు, వజినేపల్లి చక్రవర్తి మిట్టపల్లి కిరణ్, సోమవారం వల్లే ప్రాము, వేముల శివ, ఏలూరు నరసింహారావు ముదిగొండ పుల్లయ్య వర్తక సంఘ నాయకులు వ్యాపారస్తులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మా రహదారులకు సీసీ ఏర్పాటు చేయండి

**చినుకు పడితే చిత్తడేపేరుపల్లి కెసిఆర్ కాలనీవాసుల గోడు**

కారేపల్లి జూలై 26 ప్రభాతవార్త

మా రహదారి మార్గాలు బురదమయమై పాదచారులు సైతం నడవలేని దుస్థితిలో ఉన్నాయి మా సమస్యను అర్థం చేసుకొని రహదారి మార్గాలను సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం పాత కెసిఆర్ కాలనీ 20 కుటుంబాల వాసులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. కొద్దీ పాటి వర్షం పడిన రోడ్లు అన్నీ బురద మయం అయి నడిచే వీలు కూడా లేకుండా పోతుంది ప్రజాప్రతినిధులు నాయకులు కేవలం



కాలనీ వాసులకి పరామర్శలు పలకరింపులు తప్ప పని చేసింది ? ఏమి లేదు అని కాలనీ వాసులు వా పోతున్నారు. ఇటీవల బుగ్గ వాగు కు ఒకేసారి వరద ఉధృతంగా రావడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు రాజకీయ నాయకులు మా సమస్యను పరిష్కరించడం లేదని పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటి కైనా పాత కెసిఆర్ కాలనీ నీ దృష్టిలో పెట్టు కొని తాత్కాలికంగా ఎర్రవరం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు

## ఉప సర్పంచ్ ల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా శెట్టి శ్రీనివాస్ నియామకం

**అభినందించిన ఉప సర్పంచ్ లు, మండల ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు**

**హక్కుల సాధన కోసం కృషి చేస్తా**

**సమస్యల పరిష్కారానికై పోరాడుతా**

**పోరం బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా**

**నూతన జిల్లా అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్**

కామేపల్లి, జూలై 26 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం తాళ్ల గూడెం పంచాయతీ ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఆదివారం నియమితులయ్యారు.ఫో రం రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్ బొట్ల నియామక పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేశారు.జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాస్ నియమితులు కావడం పట్ల ఉప సర్పంచులు, స ర్పంచులు, మండల ప్రజలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.పలువురు శ్రీనివాస్ ను శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఉప సర్పంచ్‌ల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారానికి, ఫోరం బలోపేతానికి అంకితభావంతో పని చేస్తానని జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన శెట్టి శ్రీనివాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.తనను జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్ బొట్లకు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పోతుంరాజుకు స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారం

సత్తుపల్లి జూలై 26 ప్రభాతవా ర్త

తెలుగు సాహితీ వనం తొమ్మిదవ వార్షిక మహోత్సవం సందర్భంగా హైదరాబాదురవీంద్ర భారతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్నిగ్ధారెడ్డి బాలసాహిత్యపురస్కారాన్ని సత్తుపల్లి బాల సాహిత్య రచయితఆవులపోతురాజు స్వీకరించారు.తెలుగు సాహితీ వననిర్వాహకులు శాంతికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ఏనుగు నరసింహారెడ్డి,డాక్టర్ అంపశయ్య నవీన్, డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్తదితరులసమక్షంలో ఈపురస్కారాన్నినిర్వాహకులు అందచేశారు. పేద కుటుంబంలో జన్మించి చదువుతోపాటు బాల సాహిత్యంలో పోతురాజు చేస్తున్న కృషికి అతిధులు ప్రశంసలు అందచేశారు. పన్నెండు వేల




రూపాయల సహాయం... నిరుపేద వర్గానికి చెందిన పోతురాజు చదువు నిమిత్తం వేదిక నుండి పన్నెండు వేల రూపాయల ఆర్ధిక సహాయాన్ని అతిధులు అందచేశారు. పోతురాజు ప్రతిభను గుర్తించి సాహిత్య రచనకు ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులును ఈ సందర్భంగాఅభినందించారు.రవీంద్రభారతిలో ఆవుల పోతురాజు స్నిగ్ధారెడ్డి సాహిత్య పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా సత్తుపల్లి లోని పలు సంస్థలు ప్రముఖులు ప్రశంసలు అందచేసారు.సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి,ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,గార్లపాటి బొల్లేపల్లి ట్రస్టీనిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు,సృజన నిర్వాహకులు వాసు,ఆడమ్స్,నాగేశ్వరరావు,అయ్యదేవరశేషగిరి, మాదిరాజు మాలతి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులసంఘనాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావు,రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య,నర్సయ్య,బూరుగు దాసు తదితరులు ప్రశంసలు అందచేసిన వారిలో ఉన్నారు.

## బిఎల్ఏల పాత్ర కీలకం



పెనుబల్లి, జులై 26, ప్రభాతవా ర్త

పెనుబల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన మండల బిఎల్ఏ ల సమీక్షా సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నమోదు, సవరణలు మరియు రాబోయే కార్యక్రమాలపై బిఎల్ఏలకు ఆమె పలు దిశా నిర్దేశాలు చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, బిఎల్ఏలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లికి జలాభిషేకం,



కామేపల్లి, జూలై 26 ప్రభాత వార్త:

కామేపల్లి లో బొడ్రాయి,ముత్యాలమ్మ తల్లి కి ఆదివారం గ్రామస్తులు జలాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించి పంటలు పండించి ఆదుకోవాలని కోరుతూ పూ జలు నిర్వహించారు,మొక్కులు చెల్లించుకు న్నారు.పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలని, అందరూ ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించేందుకు తోడ్పాటును ఇవ్వాలని గ్రామ దేవతలకు పూజించారు.భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ పాల్గొన్నారు.కాగా పూజల అనంతరం వర్షం కురవడంతో గ్రామస్తులు, భక్తులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువజనులు,ఆనందాన్ని వ్యక్తం చేశారు. పూజలు ఫలించాయని వారు పేర్కొన్నారు.



## ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిగా విలీనం చేయాలి...



సత్తుపల్లి జూలై 26 ప్రభాతవా ర్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ)ని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, ఉద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని టీజీఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ కార్యదర్శి జి.ఎస్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిజిఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి డిపో జనరల్ బాడీ సమావేశం ఆదివారం డిపో అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జిఎస్ నారాయణ మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జిల్లా కార్యదర్శి పిల్లి రమేష్ కోరారు. 2017, 2021 పీఆర్సీల బకాయి అలవెన్సులను తక్షణమే ప్రకటించి చెల్లించాలని, కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాల్లో చేరిన కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం యూనియన్ డిపో అడ్‌హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీ సభ్యులు... గౌరవ అధ్యక్షులుగా దండు ఆదినారాయ ణఅధ్యక్షుడు రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి. కృష్ణ, చైర్మన్ చెన్నారావు, కార్యదర్శి ఎన్.ఆర్. కృష్ణ, మహిళా కార్యదర్శి జానకి, కోశాధికారి రవిలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బాలరావు, రఘురాం, రాజేష్, రమాదేవి, మహేశ్వరి తదితరులు పాల్గొని ఉద్యోగుల సమస్యలు, సంస్థ అభివృద్ధిపై చర్చించారు. సమావేశం చివర్లో ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## చెన్నారావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి జూలై 26 ప్రభాత వార్త



సత్తుపల్లి మండలం పరిధిలోని బేతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల చెన్నకేశవరావు ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మలు స్వగృహమైన బేతుపల్లిలో ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్, రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మొవ్వ విజయబాబులు వేర్వేరుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే, దంపతులు, ఐడీసీ చైర్మన్, లు పరమర్శించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల గుండ్ల నరసింహారావు, శివ వేణు, మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, వెల్ది జగన్ మోహన్ రావు, సర్పంచి దొడ్డ రాజేంద్రప్రసాద్, (అమ్ములు) దొడ్డ శ్రీనివాసరావు, మహమ్మద్ కమల్ పాష, గాది చెన్నారావు, కొత్తూరు కోటేశ్వరరావు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల హాజరైనారు.

# సత్తుపల్లి వార్త

## సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి



కల్లూరు, జులై 26, ప్రభాతవా ర్త

కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రెవెన్యూ నీటిపారుదల అటవీ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాలువలు డిస్ట్రిబ్యూటరీ నిర్మాణానికి భూసేకరణ పురోగతి పరిహారం పంపిణీ అంతర్ శాకల సమన్వయం రెవెన్యూ ఇరిగేషన్ ఫారెస్ట్ అధికారుల తో సమన్వయం పనిచేసే పెండింగ్లో ఉన్న క్లియరెన్స్లను భూ పరిశీలన నివేదికలను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలి



కల్లూరు, జులై 26, ప్రభాతవా్త

పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ కల్లూరు రైతు వేదికలో ఆదివారం కల్లూరు మండల పరిధిలోని 63 పోలింగ్ బూత్‌ల ఏజెంట్లతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ మాట్లాడుతూ పార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నుముక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఏజెంట్ తమ పరిధిలోని 63 బూత్‌లలో ఓటర్లతో నిరంతరం మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, బి.ఎల్.ఎ లు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ , కార్యకర్తలు మరియు 63 బూత్‌ల ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయం

పెద్దవూర జూలై 26 ప్రభాతవార్త

గ్రామ అభివృద్దే ప్రధాన ధ్యేయమని సర్పంచ్ మెండె ముత్యాలు అన్నారు. ఆదివారం గ్రామంలో రైతులు పడుతున్న ఇబ్బందిని చూసి అచ్చునబావి బాటకి ఇరువైపుల చెట్లు తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానన్నారు. . ప్రజల సహకారంతో గ్రామ పంచాయతీలో మంచినీటి సమస్య అంతర్గత రహదారులు వీధి దీపాలు వంటి సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో నక్కల నాగమ్మ మట్టారెడ్డి, నడ్డి చిన సాంబయ్య, , ఇరుమాది సరిత పాల్గొన్నారు.,

## తిరుపతమ్మ తల్లి అనుగ్రహంతో వర్షాలు కురవాలి

**కూసుమంచి జూలై 26 (ప్రభాతవార్త ) :**



వరుణ దేవుడు కరుణించి కూసుమంచి మండలం వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు,కుంటలు,భూగర్భ జలాలు నీటితో నిండి రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని పెరికసింగారం మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన తెల్లవారుజామున తిరుపతమ్మ తల్లి ని దర్శించుకుని వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అన్నదాతలైన రైతులకు ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు,ఆర్థిక ఇబ్బందులు,పంట నష్టాలు కలగకుండా చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ప్రతి రైతు కుటుంబంలో ఆనందం,సుఖశాంతులు నెలకొనాలని,తిరుపతమ్మ తల్లి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సిరిసంపదలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా జీవించాలని వీరభద్రం కోరారు.

## విద్యార్థుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**కూసుమంచి జూలై 26 (ప్రభాతవార్త )**

: కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం అనేది విద్యార్థులు,యువత నిర్వహించిన ఐక్య పోరాటానికి దక్కిన గొప్ప విజయమని కూసుమంచి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బోడా వీరు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ ఇది కేవలం ఒక వ్యక్తి పదవి నుంచి తప్పుకోవడం మాత్రమే కాదని విద్యార్థుల పోరాటం ముందు కేంద్ర ప్రభుత్వ అహంకార రాజకీయాలు తలవంచిన అరుదైన సందర్భం అని తెలిపారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గద్ద దిగడానికి ఈ రాజీనామా తొలిమెట్టుగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.విద్యార్థులు,యువత భవిష్యత్తుతో చెలగాటమాడితే దేశ యువత ఏమాత్రం సహించదని తగిన రీతిలో బుద్ధి చెబుతుందని ఈ ఉద్యమం స్పష్టంగా నిరూపించిందని చెప్పారు.రాజ్యాంగం పౌరులకు కల్పించిన నిరసన తెలిపే హక్కులను ధిక్కరించాలని చూస్తే ప్రజలు మరింత ఐక్యంగా పోరాడతారనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించాలని అన్నారు.ఈ రాజీనామా పరిణామం దేశ ప్రజల్లో కేంద్రం పై వస్తున్న తీవ్ర అసంతృప్తికి స్పష్టమైన నిదర్శనంగా పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక ఉద్యమంలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు,యువజన సంఘాలకు,ప్రజాస్వామ్య శక్తులందరికీ వీరు నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం..

**కూసుమంచి, జూలై 26 (ప్రభాతవార్త ) :**

కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి గ్రామ పంచాయతీ కార్యాలయం లో 8 వ వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మ్యాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ కొండా కృష్ణవేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూసుమంచి గ్రామ ప్రజల కోసం కంటి వైద్య శిబిరం ఏర్పాటు సంతోషకర విషయం అని, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, అంతోటి వెంకన్న, అర్వపల్లి ఉపేందర్, గోపే వరలక్ష్మి గ్రామ మాజీ సర్పంచ్ గుండా దామోదర్ రెడ్డి, తంగెళ్ళ చంద్రయ్య, రాజారావు , శరత్ మ్యాక్సీ విజన్ కంటి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అలీ బాబా చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులు

**తల్లాడ జులై 26 ప్రభాతవా ర్త**



ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు అలీ బాబా బిగ్ చిత్రపటానికి ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల సమయంలో తమతో గ్రామంలో కలిసి ప్రచారం చేసిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్ సామినేని రామప్పరావు జక్కంపూడి రమేష్ డాక్టర్ రామకృష్ణ నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు

## టన్నుల కొద్ది చేపలను పట్టుకున్న జనం





**నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**

బైరవునిపల్లి ఊరచెరువు లో చేపల లూటీ లో వందల మంది పాల్గొన్నారు. దాదాపు 20 టన్నుల కు పైగా చేపలు పరులపాలైనట్లు సొసైటీ సభ్యులు వాపోతున్నారు. ఊర చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యుల మధ్య పంచాయతీ తో శనివారం చేపల లూటీ జరిగింది. విషయం తెలుసుకున్న పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆదివారం చెరువులో చేపల కోసం ఎగబడ్డారు. మండలం లోని ఆజయతండా, చెరువుమాధారం, బైరవునిపల్లి, నాచేపల్లి, కొత్తూరు, నేలకొండపల్లి, మంగాపురంతండా తదితర ప్రాంతాలకు చెందిన వందల మంది చెరువులో చేపల వేటకు దిగారు. దాదాపు 20 టన్నుల కు పైగా చేపలు దొరికినట్లు పలువురు తెలిపారు. జనంతో చెరువు కట్ట, చెరువులో వేటతో జాతరను తలపించింది. ఒక్కో చేప దాదాపు 5 కిలోల నుంచి 7 కిలోల వరకు పైగా సైజు ఉన్నాయి. కిలో రూ.100 నుంచి 120 వరకు విక్రయించారు. చెరువుకు ప్రభుత్వం ఉచితంగా చేపలు అందించారు. చేపల లూటీ విషయంలో రెండు వర్గాలు కూడ మిన్నుకుండిపోయారు. చెరువులో సభ్యులై ఉండి సంఘంలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు సైతం కూడ చేపలు కొనుగోలు చేసుకోవటం గమనార్హం.

## అంగరంగం వైభవంగా తీజ్ వేడుకలు



**నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**

మంగాపురంతండా గ్రామం నందు ఆదివారం తీజ్ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. డీజే ఆటా, పాటలతో గిరిజన సాంప్రదాయ వస్త్రాలతో మహిళలు నృత్యాలు చేశారు. మేళతాళాలతో డప్పు, వాయిద్యాలతో భారీ ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. మంగాపురం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణిధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించగానే, అదే సమయంలో వర్షం పడటంతో గిరిజనుల సంబురాలు అంబరాన్నింటాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోబ్రియా నాయక్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సీతా నాయక్, గిరి నాయక్, గిల నాయక్, కోటేశ్వరరావు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం

**ఎతిరుమలాయపాలెం ప్రభాతవార్త జూలై 24**



తిరుమలాయపాలెం లోని ఆ గ్రామ యువకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు 20 మంది యువకులు స్వచ్ఛందంగా బ్లడ్ డొనేట్ చేశారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ పి రవిచందర్ మాట్లాడుతూ ఖమ్మంలో గల మా స్వచ్ఛంద సేవా సంస్థలో తల సేమియా వ్యాధిగ్రస్తులు 250 మంది ఉన్నారని వారికి ఒక్కొక్కరికి నెలకు రెండు ప్యాకెట్లు బ్లడ్ ఎక్కించాలని లేనిచో వారి ప్రాణాలు వదిలే ప్రమాదం ఉన్నందని అలాంటి వారికి బ్లడ్ అవసరం ఉన్నందున తిరుమలాయపాలెం గ్రామ పెద్దలు తెలుసుకొని మమ్ములను పిలిపించి సుమారు 20 మంది బ్లడ్ డొనేట్ చేశారని తెలిపారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ డొనేట్ చేయదలచిన వారు సెల్ నెంబర్ 9959593639 కి ఫోన్ చేసి రక్తదాతలుగా నిలుస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ సుజాత నరసింహారావు ఉప సర్పంచ్ బుర్ర వాసు, గ్రామ వార్డు మెంబర్స్ మల్ రెడ్డి భాగ్యమ్మ , ఓర నాగరాజు, గ్రామ పెద్దలు తుమ్మటి అజారయ్య, , కొమ్ము పూలే వీరేష్ వెంకటేష్ సంతోష్ నితీష్ ఉపేందర్, ఏసుబాబు, తదితరులు పాల్గొన్నారు




## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, జూలై 26 ప్రభాతవార్త:**

లయన్ కంటి ఆసుపత్రి వైరా వారి సహకారంతో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పైనంపల్లి గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం విజయవంతమైంది. ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఆగ్రామ సర్పంచ్ కుక్కల నరేష్ ప్రారంభించారు. ఈ శిభిరంలో దాదాపు 200 మంది కంటి రోగులకు లయన్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జి.రవిచంద్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ చైర్మన్ పచ్చ తిరపతయ్య, సెక్రటరీ జి.వి.రమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, ఉపాధ్యక్షులు తెల్లగోర్ల లింగస్వామి, క్యాంపు చైర్మన్ గెల్లా జగన్ మోహన్ రావు, కో చైర్మన్ లు వెల్లంపల్లి శ్రీనివాసరావు, కనపర్తి కోటేశ్వరరావు, సొసైటీ మాజీ చైర్మన్ లు ఏటుకూరి వెంకట రామారావు, యలమద్ది లెనిన్, వల్లంచెట్ల భాస్కం రావు, ఈసీ సభ్యులు నంచర్ల దేవిప్రసాద్, ఒరుగంటి నారాయణరావు, కొడారు వెంకటాచారి, దేవరశెట్టి లక్ష్మణరావు, షేక్ ఖాసింసాహెబ్, బండారుపల్లి నాగేశ్వరరావు, కొత్త వేణుబాబు, పొన్నగాని శ్రీనివాసరావు, పైనంపల్లి ఉసిరికాయల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పట్టుకున్న మతిస్థిమితం లేని యువకుడు

**నేలకొండపల్లి జూలై 26 ప్రభాతవార్త:**

మతిస్థిమితం లేని ఓ యువకుడు హల్చల్ చేశాడు. జనం చూస్తుండుగానే విద్యుత్ ట్రాన్సఫార్మర్ ను పట్టుకున్నాడు. స్థానికుల



చొరవతో తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంగాపురంతండా కు చెందిన నాగేశ్వరరావు అనే యువకుడు ఇటీవల మతిస్థిమితం లేకపోవటంతో ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. ఆదివారం పట్టపగలు అందరూ చూస్తుండుగా సదరు మతిస్థిమితం లేని యువకుడు మంగాపురం తండా గ్రామ వీధుల్లో పరుగులు పెడుతూ హల్ చల్ చేశాడు. నేరుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను పట్టుకున్నాడు. విద్యుత్ షాక్ తో కేకలు వేయటంతో స్థానికులు ఘటనను చూసి వెంటనే కర్రలు, చీపుర్లు ఇతరత్రా వస్తువులతో కొట్టి అతనిని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదం నుంచి విడదీశారు. అప్పటికే చేతులు కాలాయి. తీవ్ర రక్తస్రావం కావటంతో స్థానికులు 108 కు సమాచారం అందించారు. ఘటనా స్థలంలో ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. కాగా మతిస్థిమితం లేక అవసరమైన మందులు అందక ఆదరించే వారు లేక ప్రతీ నెలలో ఇలాంటి ప్రమాదకర పనులు చేస్తూ తీవ్ర ఇబ్బంది పడుతున్న మతిస్థిమితం లేని ఈ యువకుడిని ఎవరైనా స్వచ్ఛంధ సంస్థలు ప్రతినిధులు స్పందించి తగిన సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## బచ్చోడు తండా గ్రామంలో త్రాగునీటి పైపులైను లీకు

**ప్రభాత వార్త జూలై 24 తిరుమలయపాలెం**

బచ్చోడు తండా గ్రామంలో తాగునీటి పైపులైన్ లీకేజీలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ సమీపంలో గుగులోతు దస్మా ఇంటి ఎదురుగా కొంతకాలంగా పైపులైన్ లీకేజీ కావడంతో మురుగు నీరు అక్కడే నిల్వ ఉంటోంది. తిరిగి అదే మురుగు నీరు పైపు లైన్ లోనికి వెళ్లి చేరుతుండటంతో తాగునీరు కలుషితమవుతుంది. దీంతో గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. గ్రామ సర్పంచ్ , సెక్రెటరీ , పై అధికారులు వెంటనే స్పందించి లీకేజీలను అరికట్టి, సురక్షిత తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

